జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 08 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 92 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : లంబన యోగము , ఫలితము: తలచిన పనులలో సమస్యలు వస్తాయి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్..

**రాహుల్ ఆరోపణలపై ఈసీ తీవ్ర స్పందన**
**ఇది నిరాధార ఆరోపణలని వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్7(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది.

మిగతా1 2లో..

## నగరంలో కొత్తగా 65వేల ఆటోలకు అనుమతి

**ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు చోటు**
**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,జూన్7(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో

మిగతా 2లో..

# కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్‌సిగ్నల్

- నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం
- రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు
- ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం
- ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్?



హైదరాబాద్,జూన్ 7(ప్రజాజ్యోతి): తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు- దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె

మిగతా 2 లో..

# సెల్‌ఫోన్‌తో బాల్యం బంధీ!

## చిన్న పిల్లలకు ఫోన్ ఉంటేనే ముద్ద దిగేనా?

### పిల్లలకు వ్యసనంగా మారిన ఫోన్!



- ఫోన్, ట్యాబ్ వాడకంలో మునిగి తేలుతున్న బాలలు!
- ముమ్మాటికీ తల్లిదండ్రులే కారణమా?
- అట బొమ్మలకు బదులు సెల్ ఫోన్ ఇస్తున్న వైనం
- వినికిడి శక్తి పై ప్రభావం చూపుతుందంటున్న వైద్యులు!
- పిల్లల తల్లిదండ్రుల్లో మార్పు తప్పనిసరి

**ప్రస్తుత ఆధునిక యుగంలో గజిబిజి జీవితాలలో ఎవరికి వారే... యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగరీత్యా, వృత్తిరీత్యా, కుటుంబ వ్యవహారంలో బిజీగా ఉండి చిన్నపిల్లలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. అప్పట్లో పిల్లలు అందరూ సరదాగా కలిసి వీరి వీరి గుమ్మడి పండు, అష్టా చమ్మా, కైలాసం, తొక్కుడు బిల్లా, దాగుడు మూతలు ఇలా చాలా ఆటలు సరదాగా ఆడుతూ.... నానమ్మ... తాతయ్య ఒడిలో కబుర్లు... కథలు వినేవారు. చందమామ రావే... జాబిల్లి రావే... కొండెక్కి రావే... గోగుపూలు తేవే... అంటూ గతంలో చిన్నారులకు గోరుముద్దలు తినిపించేవారు.**



ఇల్లందు, జూన్ 7, ప్రజాజ్యోతి : అమ్మ లాలన... ప్రేమ అక్కడి నుండే అనుబంధంగా మారుతుంది. కానీ నేటితరం పిల్లలకు ఇవన్నీ పూర్తిగా దూరమయ్యాయి. నేడు ఆ పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారిపోయాయి. పిల్లలు అంతా టెక్నాలజీ తోనే స్నేహం చేస్తున్నారు. పుట్టి పుట్టగానే చిన్నారి చేతిలో సెల్ ఫోన్ పెడుతున్నారు. పైగా మావాడు ఫోన్ లేకపోతే అన్నం ముట్టుకోవడం లేదంటూ అదేదో గర్వంగా చెబుతుంటారు. తల్లిపాల కోసం ఏడవాల్సిన చిన్నారి చివరకు సెల్ ఫోన్ ను దూరం చేయగానే ఏడుస్తున్నాడు. ఇటువంటి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ఎన్నో ఉన్నాయి. పిల్లలు సెల్ ఫోన్ వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వీలైనంతవరకు పిల్లలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచే ప్రయత్నం చేయాలి. తల్లిదండ్రులలో పూర్తిగా మార్పు రావాలి. పుట్టినప్పటి నుండి అమ్మ సాంగత్యంలో మాటలు, నాన్న చేయి పట్టుకొని అడుగులు వేయటం నేర్చుకునే బాబు, పాప ఇప్పుడు తల్లిదండ్రులకు కాకుండా సెల్ ఫోన్ లకు దగ్గరవుతున్నారు. పిల్లవాడు ఏడిస్తే చాలు వాడు ఏది ఇస్తే ఏడుపు మానేస్తాడో అదే ఇస్తున్నారు. అదేంటో అందరికీ తెలిసిందే... సెల్ ఫోన్... పైగా

మిగతా 12 లో..

# తెలంగాణ కేబినెట్‌లో విజయశాంతికి చోటు?

- హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం
- ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేక్‌ల పేర్లు!
- మాకూ కేబినేట్‌లో చోటివ్వండి
- సిఎంను కోరిన మాదిగ ఎమ్మెల్యేలు



హైదరాబాద్,జూన్7(ప్రజాజ్యోతి): రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే విషయంలో అప్పుడూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి చోటు దక్కే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ జరుగనున్నదనే ప్రచారం జోరుగా

మిగతా 2 లో..

# రాజకీయ లబ్దికోసం కాంగ్రెస్ విషప్రచారం

- కాళేశ్వరంపై తప్పుడు ప్రచారాల గందరగోళం
- నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన ఘనత కేసీఆర్‌ది
- ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు
- వాస్తవాలు-దుష్ప్రచారాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- కాళేశ్వరం విచారణకు హాజరవుతా
- కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా
- కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు
- కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరు
- నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది
- విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా
- మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్,జూన్7(ప్రజాజ్యోతి): రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. ' కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు- వాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ- కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీ-ఎంసీల స్టోరేజీ కెపాసిటీ-, 530 మీటర్ల

మిగతా 2 లో..

## కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

**కావాలనే ఈటల కమిషన్ ముందు అబద్దాలు**
**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరణ**
**సుమోటోగా కమిషన్ ముందు హాజరవుతానని వెల్లడి**

హైదరాబాద్,జూన్7(ప్రజాజ్యోతి): కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట

మిగతా 12 లో..

## రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

**ఆదాయంకోసం సర్కార్ ఆమోదం**

హైదరాబాద్,జూన్7(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ప్లాట్లు-, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ప్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు,

మిగతా 12 లో..

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

- ఏపీ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చింది
- సీఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,జూన్7(ప్రజాజ్యోతి): బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని

మిగతా 2 లో..

# సంపాదకీయం

## ఎన్‌డిఎ పక్షాలు మోడీ భజన మానాలి!

ఎన్‌డిఎ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణించాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది.ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఎ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిగిలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పుడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ది పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసు కోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థితులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి.దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్దతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పోరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాఖస్టీల్ కావచ్చు..ఎల్‌ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఎ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. వీటికోసం చంద్రబాబు,నితీశ్ తదితరులు పట్టుబట్టాలి. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఎ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

మొదటిపేజీ తరువాయి..

కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ– వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు.ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## ఏఐజి ఆస్పత్రిలో స్వల్ప అగ్నిప్రమాదం

హైదరాబాద్,జూన్7(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు– ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళు తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కు అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వచ్చి వెళ్లిన కాసేపటికే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. మాగంటిని పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతలతో పాటు– కాంగ్రెస్ నేతలు కూడా ఆస్పత్రికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు.

## తెలంగాణ కేబినెట్‌లో విజయశాంతికి చోటు?

మొదటిపేజీ తరువాయి..

సాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఖాయం అనేది సర్వత్రా చర్చ మొదలైంది. అలాగే వివేక వెంకట్ స్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌లకు కూడా చోటు దక్కవచ్చని ప్రచారం సాగుతోంది. గతంలో గ్రేటర్ నుంచి రాష్ట్రమంత్రి వర్గంలో ప్రాతినిథ్యం ఉండేది. ప్రస్తుతం లేదు. అయితే, ఎన్నికల్లో గ్రేటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులెవరూ విజయం చేజిక్కించుకోలేదు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి రాష్ట్ర క్యాబినెట్ దక్కలేదు. నామినేటెడ్ కేటగిరిలోనూ పలువురు ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అందులో విజయశాంతి ఒకరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక.. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ప్రస్తుతం గ్రేటర్‌కు మంత్రి పదవి రావడం ఖాయమనేది, అందులో విజయశాంతి పేరు అధికంగా వినిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచారం చేశారు. అధికారం వచ్చాక ఏమీ అడగలేదనీ, ఎమ్మెల్సీ పదవిని పిలిచి ఇచ్చారనేది టాక్ ఉన్నది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గం 11 మందితో ఉండగా అందులో ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కలకు మాత్రమే మంత్రి పదవి లభించింది. ఉన్న వారిలోనూ 1:3 గా చూసినా మరో మహిళకు మంత్రివర్గంలో చోటుకల్పించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనూ విజయశాంతికి మంత్రి పదవి లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు సినీరంగానికి చెందిన ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల చలనచిత్ర పరిశ్రమ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే దిశగా ప్రయత్నం చేసినట్టుగా ఉంటుందనేది రాజకీయ వర్గాల్లోని అభిప్రాయం. ఇకపోతే వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల పేర్లుకూడా వినిపిస్తున్నాయి. రాహుల్ వీరిద్దరికీ హామీ ఇచ్చారని ప్రచారం. అయితే ఎవరెవరు అదృష్టవంతులో ఆదివారం ఉదయానికి తేలనుంది. ంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశంకల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరారు. వీరు ఇంతకు ముందే దిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గంలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగివచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్..

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన




తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలం బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని.. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారని ఆరోపించారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందని, ఆధారాలను దాచిపెడుతారని విమర్శించారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగ బోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిందని వ్యాఖ్యానించారు.

# రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ విష ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించకుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు

వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించకముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ, కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీ–ఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. మేడిగడ్డ, అన్నరం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థం ఉంది. ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీ–ఎంసీల నీటి నిల్వ ఉంటు–ంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లుంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షాలు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకున్నట్లు వివరించారు. మిడ్ మానేర్ లో పంప్ చేసి నుంచి అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు నీళ్లు తెచ్చుకున్నం. కాళేశ్వరంలో అంతర్భాగమైన వీటి అంతటా లక్షల ఎకరాల్లో పంటలు పండినయి. కాళేశ్వరం ప్రాజెక్టులో కట్టిన మోటార్లతోనే అన్నపూర్ణకు నీళ్లొచ్చినయి. అన్నపూర్ణలో పెట్టిన మోటార్లతో రంగనాయక సాగర్‌కు నీళ్లొచ్చినయి. రంగనాయక సాగర్ మోటార్లతో మిడ్ మానేర్‌కు నీళ్లొచ్చినయి. మిడ్ మానేర్ మోటార్లతో మల్లన్నసాగర్‌కు, అక్కడి మోటార్లతో కొండ పోచమ్మ సాగర్‌కు నీళ్లొచ్చినయి. ఇదంతా కాళేశ్వరంలో భాగంగానే.. వ్యవస్థ అంతా పనిచేయడం వల్లనే లక్షల ఎకరాల్లో పంట పండింది. కాళేశ్వరం కింద ఒక్క ఎకరా పారలేదు అంటడు సీఎం రేవంత్ రెడ్డి. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి అయితే, 50 వేల ఎకరాలు మాత్రమే సాగయింది అంటడు. ఇంకో కాంగ్రెస్ నాయకుడేమో లక్ష ఎకరాలే పారింది అంటడు. ఎవరి ఇష్టం వచ్చినట్లు– వారు, ఒక్కో నాయకుడు ఒక్కో లెక్క చెబుతడు. కాళేశ్వరం నీళ్లతో ఇప్పటి వరకు నేరుగా 98,570 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల ద్వారా నింపిన 456 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 39,146 ఎకరాల కొత్త ఆయకట్టు–కు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2 మరియు నిజాంసాగర్ నీటితో నింపిన 2143 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 1 లక్షా 67 వేల కొత్త ఆయకట్టు– సాగయింది. ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2, నిజాంసాగర్ ప్రాజెక్టులకు కాళేశ్వరం నీరందించి 17 లక్షల 8 వేల ఎకరాల ఆయకట్టు–ను స్థిరీకరించడం జరిగింది. కాళేశ్వరం నీళ్లు కూడెల్లి వాగు, హల్దీ వాగుల ద్వారా 66 చెక్ డ్యాములతో మరో 20 వేల 576 ఎకరాలకు సాగునీరందిందని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు



చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీ–ఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీ–ఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత–చేవెళ్ల నీటి నిల్వ సామర్థం కేవలం 11 టీ–ఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థం 141 టీ–ఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు– కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో త–÷–టటె–డు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు– కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు

నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు– ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు– పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు– మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

## నగరంలో కొత్తగా 65వేల ఆటోలకు అనుమతి

మొదటిపేజీ తరువాయి..

వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేసింది. నగరంలో జనాభా అపారమైన పెరుగుదల కారణంగా ఆటో రిక్షా పర్మిట్లకు డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేసి వాటి ఇంజిన్ను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్ఆర్ పరిధిలో అనుమతించబడవు అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. డిమాండ్ కు తగ్గట్లుగా ప్రజా రవాణాను మెరుగు పరుస్తూనే నగర కాలుష్యాన్ని తగ్గించవచ్చు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

÷–రభుత్వ ఆదేశాలతో 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఓఆర్ఆర్ లోపల కొత్త ఆటోలకు పరిమిత సంఖ్యలో అనుమతిస్తూ రవాణాశాఖ ఆదేశాలు జారీ చేసిందని, ఈ మేరకు ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలకు అనుమతిస్తూ జీవో 263 విడుదల చేసినట్లు–గా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్, 10 వేల ఎల్పీజీ ఆటోలకు అనుమతిస్తున్నామని వివరించారు. 10 వేల సీఎన్జీ ఆటోలకు అనుమతిస్తున్నామని వెల్లడించారు. 25 వేల డీజిల్, పెట్రోల్ ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేయడానికి అనుమతిస్తు ఇస్తున్నట్లు– తెలిపారు. 25 వేల ఆటోలను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీలుగా మార్చడానికి అనుమతిచ్చామన్నారు.

# కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్‌సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు–, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు– చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు– దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు– తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు– తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా



చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్టానానికి నివేదించినట్టు– తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు– తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహుర్తాలు ఖరారు చేసినట్లు– సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహుర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.

**LOST OF DOCUMENTS**

I, **Gorry Arun Kumar** S/o. Gorry Mallaiah Yadav, R/o. 6/7, IAS - IPS Officers Colony, Road No. 10, Banjara Hills, Hyderabad 500 034.This notice is hereby given to caution the general public that the above said has lost his original sale deed bearing Doc. No. 2764/2019 & 676/2024 (2 documents) registered at SRO - Shamirpet. first document Survey Nos. 418/6, 420/7, 424/9, 426/7 and 429/12 & second document 418/6, 420/7, 426/7 and 429/12 at Uddemarri (Village), Muduchintalapally (Mandal), Medchal District, while travelling towards JBS, Secunderabad. A complaint pertaining to lost documents have been registered at Rachakonda Commissionerate Office.The general public are hereby cautioned not to deal with the said lost documents in any manner and any transaction in respect of the above said lost document is void and shall not bind our client. If anyone found may handover the documents to the undermentioned.

**Gorry Arun Kumar**
R/o. 6/7, IAS, IPS Officers Colony,
Road No. 10, Banjara Hills,
Hyderabad 500 034.
**Mob: 98663 61892**

# వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయ శిఖర ప్రతిష్ట



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 7, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా వెంగ్వాపేట గ్రామంలో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయ శిఖర ప్రతిష్ట వేదపండితుల మంత్రోచ్చారణల మద్య వైభవంగా జరిగింది. వెంగ్వాపేట గ్రామంలో గల శ్రీ ఆంజనే యస్వామి ఆలయంలో గత కొన్ని రోజుల క్రితం ఆలయశిఖరం మరమ్మతులకు నోచుకోగా శిఖరాన్ని పూర్తిగా తొలగించి నూతన శిఖరాన్ని ప్రతిష్టించారు. గత రెండు నెలల క్రితం నిర్మల్‌కు చెందిన శ్రీమాన్ ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ పాత శిఖరానికి కళావ రోహణం చేసిన పిదప దానిని పూర్తిగా తొలగించి ఈరోజు నూతన శిఖరాన్ని పాంచరాత్రాగమ పద్ద తిలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో శుక్రవారం ఆలయంలో అఖండ జ్యోతి ప్రజ్వలన, విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాఃవాచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరణం, అంకురార్పణ, మహాలక్ష్మీ ఆరాధన, శ్రీ హనుమత్ సమేత శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆరాధన, స్థాపిత దేవతారాధన, మూల మంత్ర జపాలు, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం, సుందరకాండ, సంక్షేప రామాయణ పారాయణ ప్రారంభం అనంతరం నివేదన, శాత్తుమర, మంగళాశాసనంరి, తీర్థప్రసాద గోష్టితో మొదటిరోజు కార్యక్రమ సమాప్తి చేసి శనివారం ఉదయం విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాఃవాచనం, స్థాపిత దేవతారాధన అలాగే నూతన శిఖరానికి పంచామృతాభిషేకం ,అలంకరణచేసి, మూలమంత్ర జపాలు, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం, సుందరకాండ, సంక్షేప రామాయణ పారాయణంతో హోమశాలలో అగ్నిప్రతిష్ట పంచసూక్త ,మూలమంత్ర హవనంతో పాటు స్థాపిత దేవతా హోమం, రామాయణ హోమం, శ్రీ రామ పరివార మూలమంత్ర హోమం, శ్రీ సుదర్శన నారసింహ మూలమంత్ర హోమం అనంతరం ఆలయం గోపురం పైన నూతన శిఖరాన్ని సంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో ప్రతిష్ట చేసి అనంతరం హోమశాలలో మహాపూర్ణాహుతి చేసి మొదటగా ఆలయంలో గల ఆంజనేయ స్వామి వారికి కుంభాభిషేకం తర్వాత ఆలయగోపురం పైగల నూతన శిఖరానికి మహాకుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయం చుట్టూ అష్టదిక్కుల్లో బలిహరణం నిర్వహించి మహా హారతి, మంత్రపుష్పం, మంగళాశాసనం, ఆలయ యజమానులకు ,భక్తులకు తీర్థప్రసాద వినియోగం, మహదాశీర్వచనం, ఋత్విక్ బ్రాహ్మణ పండిత సత్కారంతో ప్రతిష్టా కార్యక్రమం పూర్తిచేశారు. ఇట్టి ఆలయ నూతన శిఖర ప్రతిష్టాపన కార్యక్రమానికి వెంగ్వాపేట గ్రామాభివృద్ధి కమీటీ అధ్యక్షులు భూమన్నతో పాటు కమీటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, భక్తులు పాల్గొన్నారు.



# రైతుల భూములు లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కొనసాగుతున్న అటవీశాఖ దాడులు
- పట్టించుకోని ఎంఎల్ఏ వినోద్
- బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి ఫైర్





**బెల్లంపల్లి,జూన్ 07 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నిరుపేద రైతులపై అటవీశాఖ దాడులు పెరిగాయని, వారి భూములను ప్రభుత్వం లాక్కుంటున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, న్యాయవాది కొయ్యల ఏమాజి విమర్శించారు. నెన్నెల మండలంలోని ఖర్జీ, జంగాలపేట, దమ్మిరెడ్డిపేట, కొత్తగూడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏమాజి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద రైతుల భూములను లక్ష్యంగా చేసుకొని ఆక్రమించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదాని అన్నారు. ప్రజల ఓట్లతో ఎంఎల్ఏ అయిన గడ్డం వినోద్ రైతుల గోడు పట్టించుకోవడం లేదన్నారు. ఆయన హైదరాబాద్ లో ఏసి లకే పరిమితం అయ్యాడని విమర్శించారు. రైతులు అరవై ఏళ్లుగా సాగు చేస్తున్న భూములను అటవీశాఖ అధికారులు దాడులు చేస్తే పరిణామాలు తీవ్ర%ళి%గా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట మంత్రి సీతక్క ఇటీవల నిర్వహించిన సమావేశంలో అటవీశాఖ అధికారులు రైతుల జోలికి పోవద్దని హెచ్చరించినా వారి బుద్ధి మారడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మండల అధ్యక్షులు శేఖర్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్, రైతులు మొండయ్య గౌడ్, సతీష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జారీ చేసిన జీవో 49ని వెంటనే రద్దు చేయాలి





రిలే నిరాహార దీక్షకు మద్దతుగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాక విజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మర్సకోల సరస్వతి మద్దతు తెలిపారు

**కొముురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 07 ప్రజాజ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆదిమ గిరిజన భూరక్షణ పోరాట కమిటీ,రాజ్ గోండ్ సేవా సమితి గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్షకు మద్దతుగా తుడుం దెబ్బ ఆధ్వర్యంలో మహా ర్యాలీ చేపట్టి మద్దతు తెలిపిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాక విజయ్ కుమార్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మద్దతు పలికారు అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో పోడు వ్యవసాయం చేస్తున్న రైతులపై అటవీ శాఖ అధికారులు అక్రమ కేసులు పెట్టి దౌర్జన్యాలు చేస్తున్నారనీ కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తులుగా అధికారులు పనిచేస్తు న్నారు. ఆదివాసి గ్రామాల్లో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ నిరసన తెలిపారు ఆదివాసీల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదం తో గిరిజన హక్కులు సాధించిన అమరజీవి కొమురం భీం

**గిరిజనులపై అటవీశాఖ అధికారుల వేధింపులు నిలిపివేయాలి**

పోరాటాన్ని గుర్తు చేశారు ఆదివాసి గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ అధికారులు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు ఆదివాసుల కోసం మేము అండగా ఉంటా అని ఇప్పటికైనా అధికారులు స్వేచ్ఛగా గిరిజనుల హక్కులకు అడ్డు రాకుండా శాంతి యుతంగా ఉండాలని లేని యెడల పరిస్థితి ఉదృతం చేసే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు ప్రభుత్వం పునర్ ఆలోచించి జీవో 49 ని వెంటనే రద్దుచేసి జిల్లాలో టైగర్ జోన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు మరియు గిరిజనుల న్యాయ పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు ప్రభుత్వం పులుల సంరక్షణకు చేపడుతున్న శ్రద్ధ ఆదివాసి అమాయక ప్రజల జీవన స్థితిగతుల పైన ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదని ప్రశ్నించారు ప్రభుత్వం జారీ చేసిన జీవో 49ను వెంటనే రద్దుచేసి ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోనేరు కూనప్ప టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మర్సకోల సరస్వతి వివిధ గిరిజన గిరిజనేతర పోరాట సమితి సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాలి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్

- ఎలక్షన్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేని రేవంత్ సర్కార్
- ఎలక్షన్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్



**బెల్లంపల్లి, జూన్ 07(ప్రజాజ్యోతి) :** ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో బెల్లంపల్లి స్థాయి విస్తృత సమావేశంలో ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిపసులేటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు సాధ్యపడని హామీలు ఇచ్చి ప్రజలను నట్టేట ముంచారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజల బతుకులు మారుతాయి అని అనుకుంటే ప్రజల నోట్లో బెల్లం పెట్టి కంట్లో కారంచల్లే విధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది 6 గ్యారంటీ ల పేరుతో ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి ఇంతవరకు కూడా అమలు చేయకపోవడం అనేది చాలా సిగ్గుచేటు వికలాంగులకు పెన్షన్ పెంపుదల, వితంతువులకు, వృద్ధులకు, ప్రతి ఇంటికి మహిళకు2500 పెన్షన్, కళ్యాణ లక్ష్మి లో లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం, చదువుకున్న మహిళకు స్కూటీ, ఉచిత గ్యాస్, రైతుబంధు, రైతు భరోసా అలాగే నిన్నగాక మొన్న రాజీవ్ యువ వికాసం పేరుతో లోన్లు ఇస్తామని, ఆ తర్వాత సివిల్ స్కోర్ ఉంటేనే రాజీవ్ యువ వికాసం స్కీం వర్తిస్తుందని స్వయంగా అధికారులు చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది ఇంకా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ప్రభుత్వ పథకాలు తీసుకువచ్చి మధ్యలో ఆపివేస్తాయో చూడాలి ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు మాత్రం మారడం లేదని 18 నెలలు కావస్తున్నా కూడా ఎలక్షన్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం అనేది చాలా సిగ్గుచేటు ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ సర్కార్ ఎలక్షన్లలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లేనియెడల ఎం సిపిఐ యూ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న ఈ కార్యక్రమంలో ఎఐఫ్డిడబ్ల్యు జిల్లా మహిళా కార్యదర్శి దుర్గం లక్ష్మి, సబ్బని రాజశేఖర్, రాజ్ కుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ జోన్ పేరుతో గ్రామాలను సాగు భూములను ఖాళీ చేయించే కుట్రలను జిల్లా ప్రజలు తిప్పికొట్టాలి

**బండారు రవికుమార్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 07 ప్రజాజ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెవెన్యూ గ్రామాలను భూములను ఫారెస్ట్ భూములుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను జిల్లా ప్రజానికం రైతాంగం ఐక్యమై తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సమావేశం దుర్గం దినకర్ అధ్యక్షతన పట్టణ కార్యాలయంలో ఏర్పాటు సందర్భంగా ముఖ్యఅతిథిలుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పాల్గొని మాట్లాడుతూ కాగజ్ నగర్ ప్రాంతాన్ని టైగర్ జోనుగా ప్రకటించడం అన్యాయమని అన్నారు దీనిలో భాగంగానే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకాలను, రోడ్లు మంచినీటి బోర్లు త్రీఫేస్ కరెంటు అంగన్వాడి బిల్డింగ్ లను స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణాలను మొదలుకొని జిల్లా సాగునీటి ప్రాజెక్టులైన కుమురం భీం, జగన్నాథ్ పూర్ ప్రాజెక్ట్ వరకు నిధుల కేటాయింపు నిలిపివేశారని ఆరోపించారు పట్టాలు ఉన్న భూముల్లో కూడా వ్యవసాయం చేయకుండా అడ్డుకోవడం రోజురోజుకి పెరుగుతుందని 1950 కి ముందు మ్యాప్ ప్రకారం అటవీ ఉందని, శాటిలైట్ మ్యాప్ లు ఉన్నాయని భూములు ఖాళీ చేయించడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు గ్రామాలలోని గిరిజన గిరిజనేతర ప్రజలను ఖాళీ చేయించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. కేంద్రం చేస్తున్న ఈ ప్రయత్నం పట్ల కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మేతక వైఖరి అవలంబించకుండా పోరాటానికి ముందుకు రావాలని సూచించారు పాత టైగర్ జోన్‌ని కొత్త ప్రాంతాలకు విస్తరింపజేస్తూ కాగజ్ నగర్ టైగర్ జోన్ నీ ప్రకటించడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందని అన్నారు ఈ ప్రాంతంలో ఉన్న అటవీ భూములను, ఖనిజ సంపధను బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం కుట్ర చేస్తుందని ఆరోపించారు ఉమ్మడి ఆదిలాబాద్ లోని ఆదివాసీలు పుల్లతో సావాసం చేసిన వారేనని నేడు పులుల పేరు చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వ్యవసాయం చేయనీయకుండా సొంత ఇల్లు కట్టుకోకుండా అడ్డుకోవడం సరికాదని దీనికి వ్యతిరేకంగా ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్ గొడిసెల కార్తిక్ మాల శ్రీ టికానంద్ సాయి క్రిష్ణ జె.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత







**బెల్లంపల్లి, జూన్ 07(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసినందున బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి ఆదేశాలు మేరకు బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామ పంచాయతీలో 10 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుగ్నేపల్లి తాజా మాజీ సర్పంచ్ డోలే సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసి పాక విజయ్, గ్రామపంచాయతీ కరోబార్ మల్లికార్జున్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ



**లక్ష్మణచాంద, జూన్ 7 (ప్రజా జ్యోతి) :** బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాలలో ముస్లిం సోదర సోదరీ మణులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను శనివారం రోజున ఘనంగా జరుపుకున్నారు. మజీద్‌లో ప్రార్థనలు జరిపి ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అజ్గర్ మాట్లాడుతు దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించు కుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని ఈ పండుగ పేద, ధనిక అనే తార తమ్యం లేకుండా పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపు కుంటామని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని కోరు కుంటున్నాని అన్నారు. పలువురు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెరోస్, రియల్, ఫాజిల్, దిల్షాద్, అవేజ్, సమీర్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

- ఎ ఎస్పీ రాజేష్ మీనా పర్యవేక్షణ





**ఖానాపూర్ జోన్ 7( ప్రజా జ్యోతి) :** మైనార్టీ ముస్లిం సోదరులకు పవిత్రమైన బక్రీద్ పండగ వేడుకలు ఖానాపూర్ పాత తాలూకా ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాల్లో ఘనంగా జరిగాయి నిర్మల్ జిల్లాకు చెందిన ఎ ఎస్పి రాజేష్ మీనా ఖానాపూర్ పట్టణంలో మకాం వేసి సుభాష్ నగర్ డంపింగ్ యార్డ్ అంబేద్కర్ నగర్ తో పాటు పట్టణ చివరి శివారులో పర్యటించి బక్రీద్ పండుగ మైనార్టీ సోదరులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా పశువధ జరక్కుండా పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సిఐ అజయ్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో పాటు పెంబి దస్తురాబాద్ కడం ఎస్సైలు సైతం పాల్గొన్నారు బక్రీద్ సందర్భంగా పెద్దల జ్ఞాపకార్థం స్మరించి భవిష్యత్ తరాలకు వారి ఆశీర్వాదాలు చిరస్థాయిగా ఉండాలని అల్లాను దర్గాలో ప్రార్థించారు సోదర భావంతో అలాయ్ బులాయి చేసుకొని ఇండ్లలో కుటుంబ సభ్యులకు ఇతర మిత్రులకు పెద్దల పేరా మాంసంతో పాటు సేమ్యాలను పంపి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు చాటుకున్నారు ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఎ ఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో బక్రీద్ పండగ ప్రశాంత వాతావరణం జరిగింది.

## హారులైన దివ్యాంగుల సదుపాయ ఉపకరణాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 07 ప్రజాజ్యోతి:**అర్హులైన దివ్యాంగులకు సదుపాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలు తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సదుపాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లాకు 22 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు 6 బ్యాటరీ వీల్ చైర్స్ 9 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 2 హైబ్రిడ్ వీల్ చైర్లు 11 ల్యాప్ టాప్స్, 5 యాప్స్ 1 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్ 3 ట్రై సైకిల్లు 5 స్మార్ట్ చైన్స్ మంజూరయ్యాయని తెలిపారు. అరత కలిగిన వికలాంగులు ఆన్లైన్ లో https://tgobmms.cgg gov.in లో ఈ నెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం 155326లో సంప్రదించాలని అరత గల దివ్యాంగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## తాండూర్‌లో ఘనంగా బక్రీద్



**బెల్లంపల్లి, జూన్ 07(ప్రజాజ్యోతి) :** బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో మధ్య జరుపుకోవాలని తాండూర్ కుమారస్వామి సూచించారు. తాండూరు మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై కిరణ్ కుమార్ తో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు. మతసామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరినొకరు కౌగిలించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప రాష్ట్ర బృందం



**బెల్లంపల్లి, జూన్ 07(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలోని 100 పడకల దవాఖానాను శనివారం కాయకల్ప రాష్ట్ర బృందం సందర్శించింది. ఆస్పత్రిలోని పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు.. ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందికి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు కృష్ణ, సిమ్మి, కవిత, బెల్లంపల్లి ఆస్పత్రి సూపరిండెంట్ రవి, వైద్యులు మూర్తి, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోపాలదిన్నెలో జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ చైర్మన్ లలిత




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 07** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాలదిన్నె గ్రామంలో జయశంకర్ బడిబాట కార్యక్రమ సభ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ లలిత పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గవర్నమెంట్ స్కూల్లో మంచి వసతులు కలిగి ఉన్నాయి,పిల్లలకు ఒక రూపాయి ఖర్చు లేకుండా మంచి విద్య ఉంది మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు.కాబట్టి మన గ్రామంలో ప్రభుత్వ స్కూల్లోనే పిల్లలను చేర్పించాలని పిల్లలకి వసతులు డ్రస్సులు. పుస్తకాలు ఉచితంగా ఇవ్వబడతాయి మధ్యాహ్నం రుచికరమైన భోజనం సౌకర్యం కలిగి ఉంటుంది,రాబోయే రోజుల్లో పిల్లలకు కంప్యూటర్ క్లాసులు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి అవకాశాన్ని గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపయోగించే విధంగా ఉండాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు గోపీనాథ్,స్కూల్ చైర్మన్ లలిత,అంగన్వాడి టీచర్ మార్తమ్మ,గ్రామ పెద్దలు యాకోబు,రాముడు, పరుశరాముడు,లాజరు, వెంకటేష్,గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ

– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 7:** త్యాగానికి సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణం లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలనంతరం ముస్లిం సోదరులకు ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్యాగాన్ని క్షమను గుర్తు చేస్తూ స్వార్థాన్ని త్యజించాలన్నదే బక్రీద్ మనకు ఇచ్చే సందేశమని శాంతి సామరస్యాలతో సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. భారతీయులంతా ఒక్కటే అని పహల్గాం ఉగ్రదాడి అనంతరం ప్రపంచానికి చాటామని మతాల పేరుతో దేశాన్ని విడగొట్టాలనే శత్రు దేశ కుట్రను మన సైనికులు భగ్నం చేశారని ఆయన గుర్తు చేశారు. పహల్గామ్ లో అమాయకులైన టూరిస్టులను పొట్టన పెట్టుకున్నారని ఆ సందర్భంగా దేశం మొత్తం ఏక తాటిపై నిలిచి మేమంతా భారతీయులమని మమల్ని కులమతాల పేరుతో ఎవరూ విడగొట్టలేరని ప్రపంచానికి చాటి చెప్పాం అని ఆయన గుర్తు చేశారు. మహబూబ్ నగర్ లో కొన్ని శక్తులు కులమతాల పేరుతో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నాయని కానీ మహబూబ్ నగర్ ప్రజలు వాటిని తిప్పికొట్టి సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్.టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్.సంజీవ్ ముదిరాజ్. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్.వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్.డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ.నాయకులు అవేజ్. ఫైయాజ్.అజ్మత్ అలి. గులాం జహీర్.షా ఫైసల్. ప్రముఖ న్యాయవాది భగవంతరావు.మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావంతో కలిసి ముందుకు సాగాలి

– ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి






**నాగర్ కర్నూల్, జూన్ 07 ప్రజా జ్యోతి** ఇస్లాం మతానికి మూల స్తంభాలైన ఈమాన్, నమాజ్,రోజా,జకాత్,హజ్ సూత్రాలను పాటిస్తూ ముస్లింలు సోదర భావంతో ముందుకు సాగుతూ పండగలను జరుపుకోవడం హర్షనీయమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవాళిని జాగ్రుతపర్చి మనలోని త్యాగనిరతిని చాటిచెప్పే బక్రీద్ వేడును సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ ప్రతినిధులు,పాల్గొన్నారు.

## ముజుబుర్ రహమాన్ పై అక్రమ కేసును ఎత్తి వేయాలి


– నాగర్ కర్నూల్ సబ్ జైలర్ నాగరాజు పై కేస్ చేయడం ఏంటి
– మీకు ఇష్టం వచ్చిన వారి మీద కేసు పెడతారా
– మీకు రాజ్యాంగం ఆ విధంగానే చెప్పిందా పోలీస్ వారికి



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 07:**అలంపూర్ డివిజన్ అలంపూర్ నియోజకవర్గంలో కాలుష్యాన్ని వెదజల్లే ఇత్తనాలు ఫ్యాక్టరీ కి వ్యతిరేకంగా రాజోలి మండలం పెద్ద ధన్వాడ లో రైతులు ప్రజలు చేసిన నిరసనను పట్టించుకోకుండా 12 మంది పైన కేసులు పెట్టడమేంటి అని చైతన్య మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తుంది.ఇందులో జనం సాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమ కేసు పెట్టడమేంటి అని తీవ్రంగా ఖండిస్తుంది,కేవలం యజమాన్యం ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఈ కేసు పెట్టడం అక్రమం, అన్యాయం ఫ్యాక్టరీ కి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాట వార్తలను తన పత్రికలో వార్తలుగా వేసుకున్నందుకు కేసు పెట్టడం పత్రికా స్వేచ్ఛను భంగపరిచే చర్య తప్ప వేరేవి కాదు.నాగర్ కర్నూల్ సబ్ జైలర్ నాగరాజు,జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ నిరసన ప్రకటించిన సందర్భంగా జనంలో లేరు.వీరితో పాటు తమ నిరసనను వ్యక్తం చేసిన 12 మంది పై కేసులను ఉపసంహరించుకోవాలి అని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తున్నది.ఇందులో మహిళల తలలు పగలగొట్టిన ప్రైవేట్ సైన్యంపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నా%శీ%.ఈ విషయంలో నిరాహార దీక్షలు చేసిన ప్రజలకు భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఈ దీక్షలను విరమింప చేశారు.సంపత్ కుమార్ తను ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,ఈ కేసులు నమోదు చేసిన 12 మందికి అండగా ఉండాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జ్యోతి. జయమ్మ జిల్లా అధ్యక్షురాలు, రేవతి,జిల్లా కార్యదర్శి, సంపూర్ణ,లాయర్ కమిటీ సభ్యులు రాణి, వెంకటమ్మ,కన్నమ్మ.

## ఐదు లక్షల ఎల్ఓసిని అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

– మార్గమధ్యలోనే తన వాహనాన్ని నిలిపి ఎల్ఓసి కాపీ పై సంతకం చేసి ఇచ్చిన ఎమ్మెల్యే




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 07:** అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండలం పరిధిలోని పలు వివాహాల కార్యక్రమాలకు హాజరై తిరిగి కర్నూలు కి వెళుతున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మార్గమధ్యలోనే ఆగి తూంకుంట గ్రామానికి చెందిన రవి ఆపరేషన్ కొరకు 5,00,000/- రూపాయలు ఎల్ఓసి కాఫీలో సంతకం చేసి అందజేశారు,ఏ ఎమ్మెల్యే అయినా తన ఆఫీసుకు రమ్మని వెళ్లేవారు కానీ మానవత్వం ఉన్నటువంటి వ్యక్తిగా తన మానవత్వాన్ని చాటుకున్నటువంటి ఎమ్మెల్యే విజయుడు మార్గమధ్యలోని తన వాహనాన్ని నిలిపి సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## త్యాగానికీ సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ

– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి జూన్ 7 (ప్రజా జ్యోతి):** త్యాగానికి సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారంఈద్ ఉల్ అదా సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూత్యాగానికి ప్రతీక అయిన పండుగ మనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అందరూ సోదర భావంతో జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, జమ్ముల శ్రీకాంత్, ముస్లిం పెద్దలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

– మహిళలు దేంట్లో తక్కువ కాదు
– మహిళ తలచుకుంటే ఏదైనా చేయగలదు




**గద్వాల (ప్రజాజ్యోతి) జూన్ 07:** మహిళలు అన్ని రంగాలలో రాణించి పురుషులకు ధీటుగా నిలబడాలని బోయలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే,ఓంకార్ అన్నారు.45 రోజుల్లో కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చిన రత్నకుమారి శిక్షణ పూర్తి కావడంతో దాదాపు ముప్పై మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ లో శిక్షణ ఇచ్చిన వారికి మంజూరైన ధృవపత్రాలను గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓంకార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఓంకారు మాట్లాడుతూ..రాజ్ కుమార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చేతివృత్తులపై శిక్షణ ఇవ్వడం పట్ల సంస్థ నిర్వాహకురాలు రత్నకుమారిని అభినందించారు.ఇంకా భవిష్యత్తులో శిక్షణలు కల్పించి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ స్వచ్ఛంద సేవకురాలు రత్నకుమారి,మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## గంటల వ్యవధిలోని కేసు చేదించిన గద్వాల పోలీసులు



**గద్వాల జూన్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):**గద్వాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పార్కింగ్ చేసిన లారీని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. అయితే బాధితుడు సాదిక్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసుకున్న ఎస్సై కళ్యాన్ కుమార్ విచారణ చేపట్టారు. అయితే ఎత్తుకెళ్లిన లారీని సాంకేతిక విభాగ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశీలించారు. అయితే వనపర్తి, పెబ్బేర్, బిజినపల్లి, నాగర్ కర్నూల్ , బాల్నగర్, మీదుగా లారీ వెళ్తున్నట్లు గుర్తించారు. దాదాపు 8 గంటల వ్యవధిలోనే బాల్ నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద లారీని గుర్తించారు.దీంతో లారీని పోలీసులు స్వాధీనం చేసుకొని గద్వాల స్టేషన్ కు తరలించారు. లారీ విలువ 10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.కేసు చేదనలో సాంకేత విభాగ సిబ్బంది చంద్రయ్య, కిరణ్, రాజు, యాదవ్ లు కృషి అభినందనీయ మన్నారు. స్వాధీనం చేసుకున్న లారీని బాధితులకు ఇవ్వనున్నట్లు ఎస్సై తెలిపారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

– రక్తదానానికి యువత ముందుకు రావాలి

**నాగర్ కర్నూల్, జూన్ 07 ప్రజా జ్యోతి** ప్రాణాపాయ,అపద సంకట స్థితిలో ఉన్న వ్యక్తికి అవసరమైన రక్తదానం చేయడంతో వారీ ప్రాణాలు కాపాడుటలో యువత ముందుండాలని యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు అన్నారు.శనివారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి చెందిన తిరుపతయ్య తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతూ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో చికిత్సకు చేరడంతో వైద్యులు నిర్ధారించి రక్తం తక్కువగా ఉంది ఎ.బి పాజిటివ్ రక్తం వెంటనే ఎక్కించాలనడంతో ఈ ప్రాంతంలో రక్తం లేకపోవడంతో యువశక్తి ఫౌండేషన్ మిషన్ సభ్యులు ప్రదీప్ వెంటనే స్పందించి అతనికి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు.ఆరోగ్యవంతమైన యువతీ, యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు మహేందర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో కిడ్నీ ఆపరేషన్ కోసం ఓ నెగటివ్,వనపర్తి జిల్లాలో తలసీమియా చిన్నారికి బి పాజిటివ్,నారాయణపేట జిల్లాలో గర్భిణీ స్త్రీకి బి నెగటివ్ రక్తం,పాలమూరు జిల్లాలో గర్భిణీ స్త్రీకి బి నెగటివ్ రక్తం అందించామని కాగితాల మధు తెలిపారు.వివిధ జిల్లాలో యువత ముందుకు రావడంతో రక్తం ఉచితంగా అందజేస్తున్నామని ఆయన తెలిపారు.ఆపదలో ప్రాణాపాయ స్థితిలో రక్తం అవసరమైన వారు 9949446340, 9908806285 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.రక్తదానం చేసిన యువతను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన

– విస్తృతంగా బడిబాట నిర్వహణ
– డోర్ టూ డోర్ ప్రచారం





**నర్వ జూన్ 07 ప్రజా జ్యోతి :** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలు,ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను గుర్తించారు.తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతులను వివరించారు.పాఠ్య పుస్తకాలు,వర్క్‌బుక్స్,యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనంతో పాటు రాగి జావా అందిస్తున్న సదుపాయాల గురించి తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను తల్లిదండ్రులకు,గ్రామస్తులకు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థం చేయించేందుకు అత్యాధునిక %×ఖీ% ప్యానెల్ బోర్డుల ద్వారా డిజిటల్ పాఠాలు భోదించటం జరుగుతుందని ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.గత విద్యా సంవత్సరం పదో తరగతి లో 100 శాతం ఉత్తీర్ణత సాధించటం తో పాటు,10 మంది విద్యార్థులకు 500 కు పైగా మార్కులు సాధించటం జరిగిందని వివరించటం జరిగింది. చదువు తో పాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు.గత విద్యా సంవత్సరం సైక్లింగ్ లో,షూటింగ్ బాల్ గేమ్స్ లో పాఠశాలకు చెందిన బాల,బాలికలు జాతీయ స్థాయిలో పాల్గొని బహుమతులు సాదించారని ఉపాధ్యాయులు మల్లేష్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఒక్క పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మన్యం, రాజు, శ్రీనివాసులు, సురేష్, స్వరూప, స్నేహ పాఠశాల మాజీ చైర్మన్ అయ్యన్న, విద్యార్థుల తల్లితండ్రులు వెంకటన్న, పుత్రసేన, బాబమ్మ, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ టక్కరి ఇవ్వడంతో వ్యక్తి మృతి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 07:** ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాలు గద్వాల మండలం గోనుపాడు గ్రామ నివాసి కురువ మద్దిలేటి,టిఎస్ 08 యూ జి 5894 బోలేరాతో శనివారం ఉదయం 7 గంటలకు తమ గ్రామం నుండి పెబ్బేరు సంతకు కురువ మద్దిలేటితో పాటు కురువ రాముడు ఇద్దరు ముగ్గురు కలిసి వెళ్లడం జరిగింది,సంత ముగించుకొని ఉదయం 11:30 నిమిషాలకు తిరుగు ప్రయాణంలో కృష్ణ నది బ్రిడ్జిపై తమ బొలెరో పంచర్ కావడంతో బొ లేరో బ్రిడ్జిపై ఆపి పంచర్ చేయించుకొని టైరు బిగించిన తర్వాత తమ బొలెరో ఎక్కడానికి వెళ్తుండగా వెనకాల నుండి వేగంగా వస్తున్న హెచ్ఆర్ 36 ఏసి 7117 ఒక లారీ కంటైనర్ కురువ రాముని టక్కరి ఇవ్వగా తన కాలు తన పొట్టలో తీవ్ర రక్త గాయాలు కాగా కర్నూల్ గవర్నమెంట్ హాస్పటల్ కి తరలించగా హాస్పటల్ డాక్టర్ పరిశీలించి కురువ రాముడు చనిపోయినట్టు తెలిపారని కురువ రాముడు తో పాటు వెళ్లినటువంటి వ్యక్తులు తెలిపారని ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెల్పడం జరిగింది.ఎస్సై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది.

# దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందించాలి



- ఎల్కతుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 100 పడకల హాస్పటల్‌గా ఏర్పాటు చేయాలి.
- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్

**ఎల్కతుర్తి జూన్ 7 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. దేవాదుల ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతన్న ఆదుకోవాలని.. అనేకసార్లు ఈ ప్రాంత ఎమ్మెల్యేలకు అధికారులకు విన్నవించిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహారం జరుగుతా ఉంది దీని ద్వారా రైతాంగానికి రబీ సీజన్లో చివరి ఆయకట్టు రైతన్న కందకుండా నీరు కాలల ద్వారా పోవడం లేదు మధ్య మధ్యలో గండ్లు పడి నీరు వృధాగా పోతుంది. వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ చూపి శాశ్వత పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి వరంగల్. కరీంనగర్ .మెదక్ జిల్లాలకు సరిహద్దుగా ఉన్న ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల దవాఖానగా ఏర్పాటు చేసి ప్రమాదాల గురై. కొద్ది గంటల్లో ప్రాణాలు పోయే చికిత్స అందిస్తే బ్రతికే వారు కానీ దూరంగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఉండడంవల్ల గాలిలో ప్రాణాలు ప్రజలు కోల్పోతున్నారు దీనిని గమనించి ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ కి సిపిఐ కార్యకర్తలు నాయకులు దృష్టికి తీసుకపోవడం జరిగింది వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ వంద పడగల దవాఖాన గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ప్రభుత్వంలో కొనసాగి ఆరోలైన పేదలు ఇండ్లు లేక దుర్భర జీవితం గడుపుతున్న పట్టించుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందింది ఈ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిమంది వరకే ప్రారంభించి అర్హులైన వారిని..గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేదవారిని ఆదుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది. రేషన్ కార్డు లేక దరఖాస్తులు చేసుకున్న వారికి అందరికి అధికారులు కృషి చేయాలని ప్రభుత్వం వెంటనే. రేషన్ కార్డులు మంజూరు చేసి వారిని ఆదుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల . కగార్... పేరుతో మావోయిస్టులను ఏరివేస్తామని ఎన్కౌంటర్ల ద్వారా చంపడంతో. మావోయిస్టులు స్వయంగా శాంతి చర్చలు జరపాలని కోరగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదు అనేకమంది ఎన్కౌంటర్లో చనిపోతావున్నారు.. సిపిఐ పార్టీ . కగార్ వెంటనే ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి శాంతిని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని..సిపిఐ కోరుతుంది. దేశ స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ ధనవంతులు ధనవంతులుగా మారిపోతున్నారు పేదవాడు మరింత పేదవాడుగా తరతన్యాలకు కొనసాగుతా ఉన్నాయి దారిద్ర దిగవరేఖకు సుమారు 30% నుండి 40% వరకు ప్రజల రెండు పూటల భోజనం లేక దుస్థితిలో.జీవిస్తున్నారు విద్యా వైద్యం పూర్తిగా ప్రైవేట్ కార్పొరేట్ రంగంలో చేతుల్లోకి వెళ్లిపోయింది.విద్యను వైద్యమును కొనుక్కునే దిశగా దేశంలో దాపురించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు జాతీయ చేసిన వాటిని లాభాల్లో ఉన్న సంస్థలను కూడా కార్పొరేట్ రంగానికి కట్ట పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తూ ప్రజల సంక్షేమాన్ని మరిచిపోయి జాతీయవాదం పేరుతో ప్రజలను దేశ.పౌరులను విభజించి వారి జీవితాలతో ఆడుకుంటున్నారు భారత రాజ్యాంగాన్ని అమలు చేసే దిశగా కొనసాగ లేదని భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌక్యవాదాన్ని కాపాడ కోసం ప్రజలు ఐక్యతను చాటాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు,జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్రి శ్రీనివాస్, మండల కార్యదర్శి శనగరపు రాజకుమార్, సహాయ కార్యదర్శి గడ్డం రాజనర్సు, సిపిఐ మండల నాయకులు తండ ముండయ్య,బొంత మల్లయ్య, ఆరేపల్లి చంద్రమౌళి,కర్రె రామస్వామి,మిట్టపల్లి ఆనందం,తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వం భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వసనీయ దేశంగా నిలబెట్టింది



- ప్రధాని మోదీ పాలన 11 ఏళ్లు విజయాల ప్రచారం
- కార్యకలాపాల బలోపేతంపై సమీక్ష
- భారతీయ జనతా పార్టీ దామెర మండల కార్యశాల విజయవంతం



**దామెర/ఆత్మకూరు, జూన్ 07 (ప్రజాజ్యోతి) :** మోదీ దృఢ నాయకత్వం భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వసనీయ దేశంగా నిలబెట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు, బీజేపీ దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దామెర మండల కేంద్రంలోని శ్రీరామ్ రెడ్డి నివాసంలో బీజేపీ మండల కార్యశాల నిర్వహించారు. ప్రధాని మోదీ పాలనకు 11 ఏళ్ల విజయాల ప్రచారం కార్యకలాపాల బలోపేతంపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మండల కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. సమావేశంలో ప్రధానంగా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం, ప్రధాని మోదీ పాలనకు 11 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో కేంద్ర విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహాలు, ప్రచార కార్యాచరణ, వికాస ప్రాధాన్యతలు తదితర అంశాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమ మండల ఇంచార్జి గుజ్జు సత్యనారాయణ రావు ముఖ్య అతిథులుగా హాజరై, కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు మండల నాయకత్వానికి కీలక మార్గదర్శక సూచనలు చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటి ప్రకృతి రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డా.విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రధాని నరేంద్ర మోదీ దృఢ నాయకత్వం భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వసనీయ దేశంగా నిలబెట్టింది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా యుద్ధభూమి నుంచి భారతీయులను సురక్షితంగా రక్షించడంలో భారత రక్షణ, దౌత్య సామర్థ్యం స్పష్టంగా కనిపించింది. ఇదే సమయంలో, రాజకీయ భేదాలు పక్కన పెట్టి అన్ని పార్టీల ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులను ప్రపంచవ్యాప్తంగా పంపించి, దేశ ప్రతిష్ఠ పెంపొందించడంలో మోదీ గారు చూపిన దూరదృష్టి ఎంతో ప్రశంసనీయమైనది. ప్రతి బూత్ స్థాయిలో ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం అవుతూ, ప్రధాని మోదీ గారి పాలనలో సాధించిన అభివృద్ధి ఫలాలను విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. అలాగే, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ముఖ్యంగా 6 గ్యారంటీల పేరిట ప్రజలను మోసం చేసిన 420 హామీల వాస్తవాలను, ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన హామీలలో నూటికి తొంభై శాతం అమలు చేయకపోవడం ప్రజాస్వామ్యాన్ని తీసిన తాకట్టు. బీజేపీ కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించి, ప్రచారంలో ఈ అసత్యాలపై ప్రజలకు స్పష్టత కల్పించాలి. బూత్ కమిటీలు ఉద్యమాత్మకంగా స్పందించి, ప్రతి కుటుంబానికి నిజాలను చెప్పే కార్యాచరణ చేపట్టాలి," అని ఆయన స్పష్టంగా తెలిపారు. ప్రతి బీజేపీ కార్యకర్త మోదీ పాలనలో జరిగిన విజయాలను గ్రామ స్థాయిలోని ప్రజలకు చేరవేసే బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని ఖాయం చేయాలంటే, ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి" అని డా.విజయచందర్ పేర్కొన్నారు. డా. విజయచందర్ రెడ్డి గారు నాయకులకు కార్యకర్తలకు సూచించారు. అన్ని మోర్చాలు (మహిళా, యువ, ఎస్సీ, ఓబీసీ మొదలైనవి) నిర్మించాలి. ప్రతి బూత్‌లో కనీసం 20 మంది సభ్యులతో బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలి. మండల కార్యాలయం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఇది కార్యకర్తల సమావేశాలకు, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఉపయోగ పడుతుంది. ప్రతి మూడు నెలలకు కార్యవర్గ, బూత్ కమిటీ సమావేశాలలు, చర్చ, సమీక్ష, కార్యాచరణ పథకాలు వీటి ద్వారా అమలవ్వాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, పరకాల కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు గండు ముఖేష్ గౌడ్,సూర చందర్,11 ఏళ్ల మోడీ గారి కార్యక్రమాల మండల కన్వీనర్ పిట్టల రమేష్, కో కన్వీనర్ దంసాని మనోజ్ రెడ్డి, కాశెట్టి ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు పాలకుర్తి శ్రీలత, మండల కార్యదర్శి మాందాటి ఈశ్వరమ్మ, మేరుగు శ్రీనివాస్,కొట్టే రాజు, మండల కోశాధికారి బత్తుల నాగేందర్, గంకిడి బుచ్చిరెడ్డి, కొట్టే రమేష్, వేల్పుల సుధాకర్, ఎ రమేష్, జి సమ్మిరెడ్డి, గండు పరశురాం, గువ్వ సాంబయ్య, కన్నె కొమురయ్య, శ్రీనివాస్,చుక్క మహేందర్, మంద మనోజ్, చెక్క సతీష్, బి రమేష్, బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిట్లోకి "సంక్షేమ పథకాలు"





- పేదల సొంతింటి కల నెరవేరబోతోంది..
- పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు,రేషన్‌కార్డు ఇవ్వలేదు
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి

**సంగెం, జూన్ 07 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో పేద మధ్యతరగతి నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం రోజున మండలంలోని గుంటూరు పల్లి, ఆశాలపల్లి, కాట్రపల్లి, కుంటపల్లి, సంగెం, చింతల పల్లి, పల్లారుగూడ, పోచమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలోని రెక్యానాయక్ తండలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజా చేసి కొబ్బరికాయ కొట్టి, ఇళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం సంగెం మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రొసిడింగ్ కాపీలను అందజేసి, మన పాఠశాల మనందరి బాధ్యత ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేద కుటుంబాల పేదింటి కలను నెరవేరిచేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, మహిళా, యూత్, నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారు

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును సంఖ్యను పెంచాలి..
- గ్రామస్తులు, తండావాలను కోరిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి, జూన్ 07 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలపరిధిలోని రోళ్ళకల్, సాధ్యతండ, సోమారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల బడిబాట కార్యక్రమం అమలు గురించి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాఠశాలను సందర్శించి బడి బాట కార్యక్రమం అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడంతో పాటు మన ఊర్లో ఉన్న బడిని మనమే కాపాడుకోవాలని నాయకులకు, అధ్యాపకులకు సూచించారు. ఈ విద్య సంవత్సరానికి సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను సిద్ధం చేశారన్నారు. గతంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పలు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి రేపు మీకు పుట్టబోయే బిడ్డలను కూడా ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని ఎమ్మెల్యే నూతన వధూవరులతో హామీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, అధ్యాపకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన సోదా..



**పరకాల, జూన్ 07, ప్రజాజ్యోతి :** పరకాల పట్టణానికి చెందిన గౌడుగు నాగరాజ్ – భార్గవిల కూతురు లాస్య నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమం పరకాల పట్టణం ఎఫ్‌జె ఫంక్షన్ హాల్‌లో జరగగా చిన్నారిని ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ. వారితో పాటు సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, బండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే ఎరువుల డీలర్..!

– కష్టాల కడలిపై ఎరువుల వ్యాపారం



**పరకాల, జూన్ 07, ప్రజా జ్యోతి :** కొనపోతే కొరివి అమ్మబోతే అడవి అన్నట్లుగా ఎరువుల వ్యాపారాస్తుల పరిస్థితి ఉందని పరకాల మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్ అండ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందే వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎరువుల రిటైల్ డీలర్ల వ్యాపారం, కష్టాల కడలిపై, నష్టాల నావలా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా కొన్ని ఎరువుల కంపెనీలు, రిటైల్ డీలర్లకు ఇచ్చే మార్జిన్లు గణనీయంగా తగ్గించడంతో హోల్ సేల్ డీలర్లు ఎమ్మార్పీ ధరలకు అమ్మకాలు చేస్తూ రిటైల్ గా కొన్న డీలర్లకు భారీగా నష్టపోతున్నారని అన్నారు. ప్రముఖ ఎరువుల కంపెనీలలో కొన్ని కంపెనీలు లాభపెక్షే ధ్యేయంగా ఎరువుల కంపెనీ డీలర్లపై కపట ప్రేమను చూపిస్తూ సీజను అన్సీజన్ పక్కనపెట్టి డిమాండేతర సరుకులకు ఎరువుల ఆర్డర్ తో పాటు లింకు రూపేనా కొన్ని రకాల సరుకులను తీసుకున్న హోల్ సేల్ డీలర్లుతో మాత్రమే వ్యాపారం చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే డీలర్ మిత్రులు కొనబోతే కొరివి అమ్మబోతే అడవిలా తయారైందని, లింకులో తెచ్చుకున్న సరుకులు అమ్ముడుపోక వ్యాపారంలో లాభాలు రాక డీలర్లు చితికి పోతున్నారు. కడు దుర్భార జీవితం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలు ఫర్టిలైజర్, సీడ్ డీలర్లకు న్యాయం చేసే విధంగా ముందుకు రావాలని కోరారు.

## లాస్యను ఆశీర్వదించిన తిరుపతి రెడ్డి



**పరకాల, జూన్ 07, ప్రజా జ్యోతి :** పరకాల ఎఫ్‌జె గార్డెన్‌లో పట్టణానికి చెందిన గౌడుగు నాగరాజు–భార్గవిల కూతురు లాస్య నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పరకాల మాజీ ఎంపిటిసి చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి. వారితో పాటు సీనియర్ నాయకులు చందుపట్ల నరసింహ రెడ్డి, బండి శ్రీధర్, బిఆర్ఎస్ పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రణదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన పై పోరు యాత్ర

– మహిళా సంఘాల సభ్యురాళ్లకు అవగాహన కల్పించిన కవ్వ లక్ష్మారెడ్డి



**ఎల్కతుర్తి జూన్ 7 (ప్రజాజ్యోతి) :** డ్రగ్స్ నిర్మూలనకై పోరు యాత్ర కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు అలవాటు చేసుకుని యువత వారి యొక్క జీవితాలను మధ్యంతరంగా ముగిస్తున్నారని డ్రగ్స్ వలలో పడకుండా అవగాహన కార్యక్రమాన్ని దండేపల్లి, సూరారం, వీరనారాయణపురం, వల్లభాపూర్, కోతులనడుమ గ్రామాలలో మహిళా సంఘ సభ్యురాళ్లకు అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కవ్వా లక్ష్మారెడ్డి ఎంఈఓ రిటైర్డ్,చెప్యాల ప్రకాష్, సాతూరి చంద్రమౌళి, మై స్లీప్, మహిళా సంఘ సభ్యురాలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి హోమం పూజ

– నిర్వహించిన గౌడ సంఘం కులస్తులు




**ఎల్కతుర్తి జూన్ 7 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో హోమం పూజ కార్యక్రమం ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర ఘనంగా జరిగాయి.గౌడ కులస్తులు పెద్ద ఎత్తున డప్పు చప్పుల మధ్య పూజా కార్యక్రమానికి తరలివచ్చి తమ కుటుంబ సభ్యులతో హోమ పూజలో పాల్గొన్నారు.మొదటి రోజు శుక్రవారం నాడు జమదాగ్ని,మహాముని విగ్రహాలను ఊరిగించారు. శనివారం హోమం పూజ నిర్వాయించారు.ఆదివారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జమదాగ్ని ముని,శిల యంత్ర ప్రాణ ప్రతిష్టపన,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తునట్టు తెలిపారు.సోమవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించుట, కళ్యాణం జరుపబడునని గౌడ సంఘము నాయకులు తెలిపారు.

**శ్రీ రేణుక ఎల్లమ్మ గుడికి కళాషం బహుకరణ :** వీరనారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ గౌరవ అధ్యక్షులు, నార్లగిరి మొగిలి ఆయన కుటుంబ సభ్యులు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి 65,000 వేల రూపాయలు విలువచేసే కళషము ను గుడికి బహుమనంగా ఇచ్చారు.ఆయన కళషమును చెన్నై నుండి తీసుకువచ్చారు.

## ఘనంగా ముస్లిం సోదరుల ఈద్గా బక్రీద్ పండుగ వేడుకలు..



**ఎల్కతుర్తి జూన్ 7 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులందరూ ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంఛ నియ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్సై ఎ. ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ బుచ్చిలింగం పాల్గొన్నారు .ఈద్గలో పండగ నమాజును చదువుకొని చిన్న పెద్దలందరూ ఈద్ ముబారక్ ను చెప్పుకొని ఒకరినొకరు అలింగణం చేసుకొని కలుసుకున్నారు. తదనంతరం ఇండ్లలో కుర్బాని కార్యక్రమములు జరుపుకొని ముస్లిం పెద్ద అందరికీ మటన్ పంపిణి కార్యక్రమం జరుపుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ప్రెసిడెంట్ యాకూబ్ పాషా, అక్తార్ ఆలీ, సిరీజ్, అజీజ్, రఫీ, అహ్మద్, యూనిస్, యాసీన్, బడే సాబ్, సలీం, మహమ్మద్, కాజా అన్వర్, నయిమ్ముద్దీన్, ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు పొన్నం అనూప్‌పై చేసిన వాక్యాలు సరైనవి కావు

– అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాకులు చివాకులు పేలుతున్నారు.
– కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు.



**ఎల్కతుర్తి జూన్ 7( ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ నాయకులు పొన్నం అనూప్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సింగిల్ విండో మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు గోలి రాజేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు గత పది ఏళ్ల కాలంలో మండల కేంద్రంలో ఒక్క ఇల్లు అయిన కట్టించారా ఆత్మ పరిశీలన చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తుంటే చూసి ఓర్వలేక మండలంలో బిఆర్ఎస్ నాయకులు అవాకులు చేవాకులు పేలుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం రోజున మంత్రి ఆదేశం మేరకు కాంగ్రెస్ నాయకులు పొన్నం అనూప్ స్టేజ్ పైన వచ్చి చరవాణిలో మంత్రి పొన్నం ప్రభాకర్ సందేశాన్ని ప్రజలకు వినిపించారు. దీనిని కావాలని రాజకీయం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ ప్రత్యేక నోడల్ అధికారి చేతుల మీదుగా అందజేశారు. అధికారం ఉన్నప్పుడు బిఆర్ఎస్ నాయకులు గత పది ఏళ్ల కాలంలో ప్రజా ప్రతినిధులుగా భార్యలు ఉంటే పెత్తనాలు భర్తలు చేసేవారు, బహిర్గతంగా సమావేశాలలో పాల్గొనేవారు కావాలంటే సాక్షాలు చూపించడానికి సిద్ధమని కాంగ్రెస్ నాయకులు రాజేశ్వరరావు సవాల్ విసిరారు. మంత్రి తలుచుకుంటే రజతోత్సవం సభ కూడా జరగనిచ్చేవారు కాదు అందరూ సహకరిస్తేనే సభ జరిగిందని గుర్తు చేసుకోవాలని అన్నారు. సభ అయిపోయాక రైతుల గండ్లను కూడా అలానే వదిలేశారు ఖబర్దార్ జాగ్రత్త మరొకసారి కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అభివృద్ధిలో సలహాలు సూచలిస్తే తప్పకుండా తీసుకుంటామని గత పది ఏళ్లలో టిఆర్ఎస్ నాయకులు ఏమి చేశారో చెప్పాలని, పదవుల కోసం ఎంతకైనా దిగజారే చరిత్ర మీది అని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో గోడిశాల అర్జున్ గౌడ్, కడారి సురేందర్, కడారి అశోక్, అంబాలరాజు, మాటూరి సారయ్య, అంబాల స్వామి , అంబాల ప్రశాంత్, కోరే పున్నం చందర్,బొంకూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## డప్పు సుధాకర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన సాంస్కృతిక సారధి గాయకులు

నాగారం జూన్ 07 ప్రజా జ్యోతి: మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ జానపద గాయకుడు డప్పు సుధాకర్



ప్రధమ వర్ధంతి సందర్భంగా సమాధి వద్ద ఘన నివాళులు అర్పించి డబ్బు సుధాకర్ ఆశయాలను కొనసాగిస్తామని ఉద్యమ సాంస్కృతిక సారధి కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నాడు ఈ కార్యక్రమంలో గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, చిప్పలపల్లి ఉపేందర్, దున్నపోతుల చంద్రశేఖర్, చిప్పలపల్లి శివ, చిప్పలపల్లి శ్రీకాంత్, తదితరులు హాజరై సమాధి వద్ద నివాళులర్పించారు .

## రాజన్నగూడెంలో బొడ్రాయి ప్రతిష్ట పూజలు

నిడమనూరు,జూన్ 07(ప్రజాజ్యోతి): మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్ఠించనున్నారు. శుక్రవారం, శనివారం రోజులుగా ప్రత్యేక పూజలు,హెూమాలు నిర్వహిస్తున్నారు. శనివారం పలువురు దంపతులు దేవతవిగ్రహాలకు, అభిషేకాలు, పూజలు





నిర్వహించారు. బొడ్రాయి(నాభిశిల) ప్రతిష్ఠతో పాటు గ్రామంలో మహాకాళీ, మహాలక్ష్మీ, మహాసరస్వత్మిక శ్రీ శీతల దుర్గా పరమేశ్వరి, ఆదిత్యాది నవగ్రహ, దాసాంజనేయ, ముత్యాల పరమేశ్వరి, కోటమైసమ్మ, ఈదమ్మఅమ్మవార్ల , శ్రీ సీతారామచంద్ర స్వామివార్ల విమాన కలశ, సుదర్శన చక్ర పునఃప్రతిష్టాన అమ్మవార్ల ప్రతిష్ట విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించి జలాభిషేకాలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య, మండలి చినలింగయ్య, మజ్జిగపు దయాకర్ రెడ్డి, ఉమ్మడి వెంకట్ రెడ్డి,నాగిరెడ్డి,రామకృష్ణ, మండలి పుల్లయ్య వినోద్, మండలి నాగేందర్,సత్యనారాయణ, ఉమ్మడి వెంకట్ రెడ్డి, మజ్జిగ నాగిరెడ్డి, బొడ్డు రవి, శ్రీనివాస్,ప్రభాకర్, రాముడు,పురోహితులు కృష్ణమాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తి, మారవజుల శ్రీనివాస్ శర్మ, మోహన్ శర్మ, ,తదితరులు, పాల్గొన్నారు.

## సకాలంలో స్పందించిన ఖాకీలు ... నిండు ప్రాణం నిలిపారు..!

**ఆత్మహత్య కు ప్రయత్నించిన యువతని కాపాడిన పోలీసులు**

మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజాజ్యోతి ): కుటుంబ కలహాలతో విరక్తి చెందిన ఓ యువతి.. రైలు కిందపడి ఆత్మహత్య చేసుకునేందుకు సన్నద్ధమయ్యింది... గమనించిన గుర్తుతెలియని వ్యక్తి 100 కాల్ కు సమాచారం అందించారు... వెంటనే స్పందించిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని... మరు క్షణం లో రైలు కింద పడబోయిన యువతిని కాపాడి నిండు ప్రాణాలు నిలిపారు... పోలీసులు స్పందించిన తీరుకు పట్టణ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు... ఈ సంఘటన బక్రీద్ పర్వదినం శనివారం నాడు మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పట్టణంలోని చైతన్య నగర్ కు చెందిన రమావత్ శ్రీలత టైలర్ గా పనిచేస్తుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపంతో ఆత్మహత్య చేసుకునేందుకు రైల్వే స్టేషన్ సమీపానికి చేరుకొని పట్టాలెక్కింది. గమనించిన కొందరు అత్యవసరంగా 100 కాల్ కు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన టూ టౌన్ స్టేషన్ కి చెందిన కానిస్టేబుల్ ధనంజయ, హెూం గార్డ్ నాగరాజు లు హుటాహుటిన ట్రాక్ వద్దకు చేరుకొని ఆమెను పక్కకు తీసుకువచ్చారు. అదే సమయంలో జన్మభూమి ఎక్స్ప్రెస్ రావడంతో త్రుటిలో ప్రాణాపాయం తప్పినట్లు అయింది. ఆత్మహత్య ప్రయత్నం చేయటం తప్పని సదరు యువతకి కౌన్సిలింగ్ ఇచ్చి, వారి బంధువులను పిలిపించి అప్పగించారు. సకాలంలో స్పందించి నిండు ప్రాణం నిలిపిన పోలీసుల తీరును పట్టణ ప్రజలు హర్షిస్తూ అభినందనలు తెలిపారు. డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, సీఐ జెట్టి సోమ నరసయ్య, ఎస్సై రాంబాబు లు కానిస్టేబుళ్లను అభినందించారు.



# త్యాగాలకు ప్రతీక బక్రీద్

ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని, రాష్ట్ర, జిల్లా ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన

నల్గొండ జూన్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి): త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర



రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని, రాష్ట్ర, జిల్లా ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ...... ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్, రంజాన్ పండుగలను ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకొంటారని , ఈ రెండు పండుగలు త్యాగాలకు ప్రతీకగా నిర్వహించుకోవడం మనం చూస్తున్నామని అన్నారు. బక్రీద్ సందర్భంగా అందరూ బాగుండాలని ఆయన అల్లాను ప్రార్థించారు. దేశంలోని పరిణామాలను గమనిస్తూ మతసామరస్యం పాటిస్తూ సెక్యులర్ భావాన్ని కాపాడుకుంటూ రాష్ట్ర ,జిల్లా ప్రజలు ముందుకు వెళ్లాలన్నారు. తాము ముస్లిం మైనారిటీ ప్రజల సంక్షేమానికై మొదటినుండి కృషి చేస్తున్నామని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ను కొట్లాడి కల్పించడం జరిగిందని, ఇప్పటికీ అది కొనసాగుతున్నదని అన్నారు. పేద ముస్లిం మైనారిటీ ప్రజల అభివృద్ధికి ఉపాధి, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామని, వారి సొంత కాళ్లపై వారు నిలబడే విధంగా చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకోవడంతో పాటు, వ్యాపార రంగంలో రాణించే విధంగా





చర్యలు తీసుకుంటున్నామని, అంతేకాక పేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టామని, ఏ ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గాను దశలవారీగా, అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి పేదవాడికి అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. నల్గొండ పట్టణంలో 34 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా దీనిని ప్రారంభించుకోబోతున్నామని,ఈ కేంద్రం ద్వారా మహిళలు టైలరింగ్ తో పాటు, ఎంబ్రాయిడరీ తదితర అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, మహిళలు, పేద వారు సొంతంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ హరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం మత పెద్ద హాఫీసుద్దీన్, తదితరులు ఉన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

కోదాడలో ఘనంగా బక్రీద్ వేడుకలు

ఈద్గాలో సామూహిక ప్రార్ధనలు

ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన పలు రాజకీయ పక్షాల నాయకులు

కోదాడ టౌన్ ,జూన్ 7 ( ప్రజా జ్యోతి): త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని



కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ రషాది అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి మాట్లాడారు. బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం భక్తి భావాన్ని విశ్వాసాన్ని త్యాగ భవనాలను సమాజానికి ప్రబోధిస్తుందన్నారు. ఈ పండుగ రోజున అల్లాకు ఇష్టమైన ఆచారం ఖుర్బానీ ఇవ్వడం అన్నారు. పండుగలోని పరమార్థం జంతువులను బలివడమే కాదని హృదయంలోని స్వార్థం అహంకారం భౌతిక ఆసక్తులను త్యాగం చేసి అల్లాకు దగ్గరవడమే అన్నారు. స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపాదనలో కొంత త్యాగం చేసి పేదల ఆకలి తీర్చడం మానవత్వాన్ని వెలుగులోకి తేవడమే అన్నారు. సామూహిక ప్రార్థన అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని సోదర భావాలు వ్యక్తం చేస్తూ శు



భాకాంక్షలు తెలుపుతున్నారు బక్రీద్ సందర్భంగా పలు రాజకీయ పక్షాల నాయకులు ఈదుగా వద్ద ముస్లిం సోదరులకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సాలార్జంగ్ పేట 9వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ మదర్ సాహెబ్ సామూహిక ప్రార్థనల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు షేక్ మదర్ సాహెబ్, షమ్మీ,ఖాజా, బాగ్దాద్, బాజాన్, అలీ భాయ్, ముస్తఫా, మజహార్, సాదిక్, తది తరులు ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించిన మంత్రి

నూతనంగా నిర్మించిన పుట్ట మండపం ప్రారంభం

కనగల్ జూన్ 7 (ప్రజా జ్యోతి): ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉ



ండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమ్మవారిని ప్రార్థించారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం, ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి పుట్ట మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...నల్గొండ జిల్లా ప్రజలు ఎల్లప్పుడు సుఖః శాంతులతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ,ప్రజలు అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు పొంది ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి దేవాలయ అభివృద్ధితోపాటు, ధర్వేశిపురం, కనగల్లు



అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు. ధర్వేశిపురం లో ప్రత్యేకించి సిసి రోడ్ల నిర్మాణం, సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ , ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు నల్గొండ తో పాటు, చుట్టుపక్కల జిల్లాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో వస్తున్నారని ,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దశలవారిగా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అడ్డగూడూర్ జూన్ 7( ప్రజా జ్యోతి): అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో పనుమటి సురేష్ భార్య మీనా ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వళ్ళంభట్ల రవీందర్ రావు,పనుమటి బిక్షం, ఆంజనేయులు, చంటి,ప్రవీణ్, జగన్, పున్నయ్య ఉన్నారు.



## జనరల్ బాడీ తీర్మానం మేరకే క్లబ్ కొత్త భవనం బహిరంగ వేలం

**బిల్డింగ్ అమ్మకం కమిటీ పాలకవర్గం నిర్ణయం మేరకు అమ్మకం ప్రతిపాదనలు జరుగుతున్నాయి**

**ఒక సామాజిక వర్గం కు భవనం కట్టబట్టే ప్రయత్నం జరుగుతుందనేది అవాస్తవం**

**బహిరంగ వేలంలో ఎవరైనా పొందవచ్చు**

**పబ్లిక్ క్లబ్ బహిరంగ వేలంపై కొందరు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం**

**చట్టపరిధికి లోబడే క్లబ్ భవనం అమ్మకం క్లబ్ కార్యకలాపాలు**

**పాలకవర్గ తీర్మానం మేరకు క్లబ్ బహిరంగ వేలం నేడు కొనసాగుతుంది**

కోదాడ టౌన్ ,జూన్ 7 (ప్రజా జ్యోతి): జనరల్ బాడీ తీర్మానం మేరకే పబ్లిక్ క్లబ్ కొత్త భవనం బహిరంగ వేలం నిర్ణయం తీసుకున్నామని కోదాడ పబ్లిక్ క్లబ్ కార్యదర్శి బొల్లు రాంబాబు అన్నారు. శనివారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవనం బహిరంగ వేలం పై కొందరు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అని వారి ఆరోపణలు ఖండించారు. భవనం అమ్మకానికి



సంబంధించి అన్ని సామాజిక వర్గాలతో కూడిన కమిటీని వేయడం జరిగిందన్నారు. ఒక సామాజిక వర్గం వారికి భవనం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందనేది అవాస్తవం అని బహిరంగ వేలంలో ఎవరు ఎక్కువ చెల్లిస్తే నిబంధనల ప్రకారం కమిటీ వారికి అప్పగిస్తుంది అన్నారు. చట్ట పరిధికి లోబడి క్లబ్ భవనం అమ్మకం కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. క్లబ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు అమెరికాలో ఉన్న వారి సంప్రదింపులతోనే బహిరంగ వేలం ప్రక్రియ జరుగుతుంది అన్నారు. పాలకవర్గం అమ్మకం కమిటీల నిర్ణయం మేరకు నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. బహిరంగ వేలంలో నిబంధనల ప్రకారం ఎవరైనా పాల్గొనవచ్చు అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరీ చింతలపాటి శేఖర్, కార్యవర్గ సభ్యులు గుండపునేని వేణు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడి పిలుస్తుంది

సర్కారు బడిలో ఉన్నతమైన విద్య

అనంతగిరి, జూన్, 07(ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బడిబాటలో భాగంగా అనంతగిరి మండలం కొత్తగూడెంలో జరిగిన బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి



తల్లాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు ప్రభుత్వ పాఠశాలలో వసతులు అనగా మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతలు యూనిఫామ్, డిజిటల్ విద్యా బోధనలను ఉపయోగించుకోవాలని మరియు ప్రభుత్వ పాఠశాలల్లో ని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని తల్లిదండ్రులకు విద్యార్థులకు తెలియజేసినారు ఈ సందర్భంగా కొత్తగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ గొండ్రియాల ఉపాధ్యాయులు ఎల్లయ్య, లక్ష్మీనరసయ్య, ఉపేంద్ర ,విజయ్ ,వేణు, వెంకటరత్నం ,శ్రీధర్, నాగేశ్వరరావు మరియు కొత్తగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బి ఆర్ కే రెడ్డి అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# నందిపేట మండలంలో బక్రీద్ ఉత్సాహం

– భక్తి శ్రద్ధాలతో ఈద్గాహ్‌లలో నమాజ్ ఆచరించిన ముస్లిం సోదరులు




**నందిపేట, జూన్ 7:** త్యాగానికి ప్రతీకగా పరిగణించే ఈద్ ఉల్ అజ్హా (బక్రీద్) పండుగను నందిపేట మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుఝామున నుంచే ఈద్గాహ్‌ల వద్ద ప్రత్యేక నమాజులు నిర్వహించడంతో పండుగ నూతనోత్సాహం కనిపించింది. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం తన కుమారుడు ఇస్మాయిల్ అలైహిస్సలాంను అల్లాహ్ కొరకు బలి చేయడానికి సిద్ధపడిన త్యాగాన్ని ముస్లింలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మేకలు, గొర్రెలను బలిచేసి, మాంసాన్ని పేదలకు, బంధువులకు పంచారు. కుటుంబసభ్యులతో విందులు నిర్వహించారు. నందిపేట, ఖుదా నూర్‌పూర్, వన్నెల్, దొంకేశ్వర్, నూత్పల్లి, తొండకూర్, అయిలాపూర్, మల్లారం తదితర గ్రామాల్లో పండుగ ఉత్సాహంగా జరగింది. ఈ సందర్భంగా మంద మహిపాల్, సిలిండర్ లింగం, ముస్లిం కమిటీ అధ్యక్షుడు జావేద్, ఫౌండర్ షేక్ గౌస్, నందిపేట్ కమిటీ అధ్యక్షుడు షౌకతుల్ బారీ, మాజీ కో ఆప్షన్ సభ్యులు మజారుద్దీన్, సయ్యద్ హుస్సేన్, మాజీ అధ్యక్షులు అహ్మద్ ఖాన్, కలిం, జమాత్–ఎ–ఇస్లామీ హింద్ నాయకుడు ఫారూఖ్ ఖాన్, టీఆర్ఎస్ మైనారిటీ సెల్ పాషా, కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఇసుబ్ పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గాహ్‌ల వద్ద ఎస్ఐ చిరంజీవి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షణ నిర్వహించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట



**నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం** 2025–26 విద్యా సంవత్సరనీకి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ భీంగల్ స్కూల్ లో ఎం ఈ ఓ డి స్వామి స్కూల్ కి సంబదించిన ఫ్లెక్సీ లు మరియు కరపత్రలను ఆవిష్కరించారు ఈసందర్బంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యా,ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ లు, మధ్యాహ్నం భోజనం,రాగిజావ, వారానికి మూడు కోడిగుడ్డు లు, ప్రభుత్వం అందిస్తుంది కాబట్టి ప్రభుత్వ పాఠశాల ల్లో చేరి అందరు ఈఅవకాశన్ని వినియోగించుకోగలరు అని కోరారు, ఈకార్యక్రమం లో ఉపాధ్యాయులు లింబాద్రి, రఘువాన్, శివకుమార్, రాజకుమార్, రాజేందర్,ఇమానియల్, వినోద్, వినోద్ సాగర్, తదితరులు పాలుగోన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మండల విద్యాశాఖ అధికారి కట్టా ఆంజనేయులు



**రెంజల్, జూన్ 07(ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల లోనే చేర్పించాలని రెంజల్ మండల విద్యాశాఖ అధికారి కట్టా ఆంజనేయులు అన్నారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా సాటాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం లో అయన పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుందని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, వసతులు ఉన్నాయని శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సాంబాపూర్ గ్రామ మున్నూరుకాపు

# సంఘం అధ్యక్షుడిగా మేకల రవి పటేల్



**బీర్కూర్ ( ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ జూన్ 07** బీర్కూరు మండలంలోని సాంబాపూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా మేకల రవి, ఉపాధ్యక్షులు మేకల భూమయ్య , ప్రధాన కార్యదర్శి చామంతి హను మండ్లు, కార్యదర్శి బరిసెట్టి సుదర్శన్, కోశాధికారిగా బండారి భూమయ్య, సలహాదారులుగా చామంతి పోశెట్టి, మేకల శ్రీనివాస్ ,మేకల సురేష్, బర్సెట్టి నందకుమార్, మేకల సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశమై ప్రతి సభ్యుడు సంఘ అభివృద్ధికి తొడ్పడాలని అందరు కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని కోరడమైనది ఈ సమావేశంలో బీర్కూర్ మండల మున్నూరుకాపు అధ్యక్షులు.. ముఖ్యఅతిథిగా మేకల విట్టల్ పటేల్ మరియు ఎంగాయి సత్యం పటేల్ , మండల ప్రధానకార్యదర్శి రెంజర్ల అనిల్ పటేల్ పాల్గొని అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు కుల పెద్దలకు శాలువలతో సత్కరించి, విజయవంతం చేయడం జరిగింది.

## షబ్బీర్ అలీకి బక్రీద్

# శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 7:** కామారెడ్డి బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావ్ , లీగల్ సెల్ చైర్మన్ దేవరాజ్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ భగవంతుడు షబ్బీర్ అలీ వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు మరిన్ని ప్రజా సంక్షేమ కోసం ఇంకా మంచి పథకాలు తేవాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు, జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు ఐరేని సందీప్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రామ గౌడ్, ఎర్రవాటి శ్యామ్ గౌడ్ కిరణ్ కార్యక్రమంలో పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఎంపిక



**బాల్కొండ ఆర్ సి జూన్7 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల గ్రామంలో పల్లికొండ గ్రామంలోరాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు పల్లికొండ క్రీడాకారులు ఎంపిక. ఈనెల 5 తారీకునా నిజామాబాద్ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలుర సబ్ జూనియర్ (16 సం,,) ఎంపిక జావిద్ భాయ్ మినీ స్టేడియం ఆర్మూర్ లో నిర్వహించడం జరిగినది. పల్లికొండ పాఠశాలకు చెందినటువంటి పి రాము, పి రానా, భార్గవ్, స్టాండ్ బాయ్ గా మనీ, శ్రీనాథ్ మరియు నితీష్ ఎంపిక అయ్యారు. వీరు అదిలాబాద్ జిల్లాలో ఈనెల 9 10 11 తేదీలలో జరుగు జరగబోయే రాష్ట్రస్థాయి హాకీ క్రీడలలో పాల్గొంటారు అని స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చిన్నయ్య తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ మేడం క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందం వీడీసీ దేవనపల్లి రాజన్న, గోరుముంతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జిజిహేచ్ డైట్ నిర్వహణపై డిఎంఈ నోటీసులు

– నోటీసులపై చర్యలు శూన్యమేనా.?
– జీజీహెచ్‌లో డైట్ కాంట్రాక్ట్ పై అన్ని అనుమానాలే.?
– నిర్వహణపై ఫిర్యాదులు
– విజిలెన్స్ విచారణతో నోటీసులు జారీ చేసిన అధికారులు
– జిల్లా కలెక్టర్ పైనే ఆశలు

**(నిజామాబాద్ బ్యూరో – ఎడ్ల సంజీవ్ – ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జీజీహెచ్ లో డైట్ నిర్వహణ అది నుంచే వివాదాస్పదంగా మారింది. అసలు కాంట్రాక్టర్ కాకుండా అదే పేరుతో వేరే వ్యక్తి నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ లెక్కలు తేల్చడం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారు. ఇదిలా ఉంటే డైట్ నిర్వహణ సక్రమంగా లేదని ఉన్నంతధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఫలితంగా ఇటీవల డైట్ నిర్వహణపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విచారణ చేసారు. ఇందులో అసలు లోగుట్టును ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఫలితంగా నోటీసులు జారీ అయ్యాయి.

**ఏం జరిగింది..**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) రోజుకు వేలమంది రోగులు వస్తున్నారు. ఇన్ పెషేంట్లుగా వందల మంది చేరుతున్నారు. వీరి కోసం అలాగే హాస్టల్, సిబ్బంది కోసం భోజన సౌకర్యం కోసం టెండర్లు నిర్వహిస్తారు. కాంట్రాక్ట్ దక్కించుకున్న వారు భోజన వసతి ఏర్పాటు చేయాలి. ఇది జిజిహేచ్ లో భోజనం అందుతున్న తీరు. అయితే నిజామాబాదు జిజిహేచ్ లో భోజనం ఏర్పాటులో నిర్లక్ష్యం, క్వాలిటీ మెయింటెన్స్, అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వీటిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. దింతో డిఏంఈ నరేంద్ర కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ షోకాజ్ నోటీసులకు ఆసుపత్రి సూపరింటెండెంట్ సమాధానం పంపడమే కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి. అలాగే కాంట్రాక్టర్ ను తొలగించినట్లు అయితే వెంటనే కొత్త కాంట్రాక్టర్ ను నియమించాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు.

**గోప్యం ఖరీదేంత.?**

నిజామాబాద్ జీజీహెచ్ లో డైట్ నిర్వహణపై ఎన్నో ఫిర్యాదులు వచ్చాయి. కానీ చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనకడుగు వేస్తున్నారు. ఇందుకు కారణాలు ఏమిటీ అనేది ఎవరికి అంతు చిక్కడం లేదు. అయితే ఎక్కడ డైట్ నిర్వహణ పై లెక్కకు మించిన ఆరోపణ లు ఉండటం గమనార్హం. 2016 నుంచి ఇప్పటి వరకు ఎం/ఎస్. వై. శ్రీనివాస్ డైట్ కాంట్రాక్టర్ కు మాత్రమే కాంట్రాక్ట్ దక్కుతుంది. 2016 లో ముగ్గురు, 2019 లో ముగ్గురు, 2022 లో అయిదుగురు, 2024 లో 11 మంది టెండర్లు వేసిన ఒకే ఒక ఎం/ఎస్. వై. శ్రీనివాస్ కు మాత్రమే కాంట్రాక్ దక్కుతుంది. ఇది ఇప్పటికి కాంట్రాక్టర్లకు ఎవరికి అంతు చిక్కని వ్యవహారం. దీనితో ఈ గోప్యం ఖరీదు ఎంత అనే ప్రశ్న పదేళ్లుగా ప్రశ్నగానే మిగిలింది. ఇప్పటికి అయిన జిల్లా అధికారులు ఈ గుట్టు విప్పుతారో లేదో చూద్దాం.

**ఏ నోటీసులు రాలేదు: ఆర్ఎంఓ, జీజీహెచ్**

డైట్ కు సంబంధించి మాకు ఎలాంటి నోటీసులు రాలేదు. ఒకవేళ వస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటాం.

## బక్రీద్ పండగ శుభాకాంక్షలు

# తెలిపిన ఆగ్రో చైర్మన్ కాసుల





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 07.** ముస్లిం సోదరులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ బక్రీద్ పండగ సందర్భంగా బాన్సువాడ పట్టణ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ జంగం చైర్మన్ గంగాధర్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖాలేఖ్, నాయకులు అంజిరెడ్డి, మహమ్మద్ ఎజాజ్, అలీబిన్ అబ్దుల్లా, కాసుల రోహిత్, నార్ల రవీందర్, యండి. దావూద్, నర్సన్న చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన విద్యార్థి లింబాద్రి




**బాల్కొండ ఆర్ సి జూన్ 7 ప్రజా జ్యోతి** నిజామాబాద్‌లోని (నూతపల్లి) గ్రామంలో ఎంజెపి బాయ్స్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న భీమ్‌గల్ మండల్ బాబానగర్ గ్రామ తాండకు చెందిన మలావత్ తిరుపతి కుమారుడు మలావత్ లింబాద్రి ఇటీవల ఎవరెస్ట్ అడ్వెంచర్ శిబిరానికి ఎంపికయ్యాడు.రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 20 మంది విద్యార్థులతో కలిసి గత నెల బయలుదేరాడు. ఇందులో భాగంగా వారు తాజాగా 5,150 మీటర్ల ఎత్తులోని నార్త్ ఎవరెస్ట్ బేస్ క్యాంపు చేరు కున్నారు.ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ,రాకేష్, ఆధ్వర్యంలో వీరు పర్వతారోహణకు వెళ్లారు. లింబాద్రి ను ఆర్సీవో సత్యనాథ్ రెడ్డి, నూతపల్లి పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ గౌడ్,ఫిజికల్ డైరెక్టర్ పీడీ ప్రదీప్,అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ. భీమ్‌గల్ మండలం బాబానగర్ గ్రామ పరిధిలో ఉన్న అతి చిన్న తాళ్లకుంట తండాకు చెందిన మలావత్ లింబాద్రి నిజామాబాద్ జిల్లాలోని ఎం జె పి స్కూల్ బాయ్స్ (నూతపల్లి) పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న లింబాద్రి ఇటీవల ఎవరెస్ట్ అడ్వెంచర్ శిబిరానికి ఎంపి కయ్యాడు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 20 మంది విద్యార్థులతో కలిసి గత నెల బయలుదేరాడు. ఇందులో భాగంగా వారు తాజాగా 5,150 మీటర్ల ఎత్తులోని నార్త్ ఎవరెస్ట్ బేస్ క్యాంపు చేరుకున్నారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ అన్నారు. ఈ విద్యార్థికి ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థులు కూడా ఇలాంటి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి మీ పాఠశాలకు గ్రామానికి,మీ మండలానికి మీ జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఫిజికల్ డైరెక్టర్ ( పిడి) ప్రదీప్ కొనియాడారు. గ్రామస్తులు మాట్లాడుతూ. నిజామాబాద్ జిల్లా లోని నూతపల్లి గ్రామంలో బాయ్స్ పాఠశాలలో చదువుకొని అతి చిన్న వయసులో ఇంతటి అద్భుతం సృష్టించి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మలావత్ లింబాద్రి కు గ్రామస్తులు ప్రత్యేక అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇటీవల జైడి మల్లేష్ కుమారుడు మృతి చెందడంతో

# వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**నిజామాబాదు ఆర్ సి ప్రజాజ్యోతి ప్రతినిధి బుస మహేష్** ఈరోజు జక్రాన్ పల్లి లో ఇటీవల జైడి మల్లేష్ కుమారుడు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి మరియు మన తెలంగాణ రిపోర్టర్ గంగాధర్ కూతురు వెన్నెల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గంగాధర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి మరియు వివేక్ నగర్ తండాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందన బాణావత్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరమర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి మరియు కేశు పల్లి తండా లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాదావత్ నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఇట్టి కార్యక్రమంలో నిజామాబాదు రూరల్ సోషల్ మీడియా కోడినేటర్ సొప్పరి వినోద్ ఎక్స్ డి సి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి శేఖర్ గౌడ్ భాస్కర్ రెడ్డి ఉమ్మాజీ నరేష్ మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి ఎక్స్ సర్పంచులు కాట్ పల్లి నర్సిరెడ్డి మునిపల్లి చిన్న సాయి రెడ్డి గొర్తె రాజేందర్ జక్కం బాలకిషన్ కిషన్ నాయక్ ఆర్గుల్ సొసైటీ చేర్మెన్ గంగారెడ్డి ఎక్స్మ్యాస్ చైర్మన్ కొలిప్యాక్ భాస్కర్ ఎక్స్ ఎంపిటిసిలు జితేందర్ నాయక్ గంగారెడ్డి రమణ రెడ్డి ముద్దుల రమేష్ నాయకులు గడ్డం సంజయ్ వసంత్ రావు నట్టా తీరపతి గన్న లక్ష్మణ్ శ్రీనివాస్ గౌడ్ సోప్పరి సుధీర్ బాలయ్య గంగాధర్ శ్రీను రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యాకార్తలు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ఏర్గట్ల జూన్ 07 : ప్రజాజ్యోతి:** మండల కేంద్ర%శీ%లో ముఖ్యమంత్రి సహాయనిధి 2,57,500/- రూపాయల చెక్కులను 11 మంది లబ్ధిదారుల ఇంటి వద్దకువెళ్లి అందచేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ చెక్కులను ఆరోగ్య రీత్యా దవాఖానలో చికత్స చేపించుకున్నవారికి మంజూరు ఇప్పించిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ.... ఈ ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలోపే పార్టీలకు అతీతంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వారి ఇంటి నుండి అప్లికేషన్లు స్వీకరించి చెక్కులు మంజూరు అయినా తర్వాత వారి ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు అందచెయ్యడం జరుగుతుంది. ఏర్గట్ల కు సంబదించి ఇప్పటికీ 18 నెలలోనే 62 కుటుంబాలకు లబ్ధి చెక్కులను అందచేయటం జరిగింది. ఇంకా 50 వరకు అప్లికేషన్లు పెండింగ్ యున్నవి అవి మంజూరు కావాల్సి యుంది. ప్రతి ఒక్కరికి ఆలస్యమైనా రావడం పక్కా జరుగుతుందని గ్రామములో ఎవరు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు అప్లికేషన్ అందచేసిన మంజూరు చేపించే బాద్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొడుకును చెరువులో తోసి తల్లి ఆత్మహత్య




**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 7:** కామారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఓ తల్లి తన కొడుకును చెరువులో తోసేసి తానూ సూసైడ్ చేసుకుంది. కామారెడ్డి మండలం నర్సన్నపల్లిలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. శరంపల్లి గ్రామానికి చెందిన రాచమొల్ల స్రవంతి(24) శుక్రవారం సాయంత్రం ఇంట్లో గొడవ పడి నాలుగేళ్ల కొడుకు రుద్రేష్, ఏడేళ్ల కూతురు శ్రీవల్లితో కలిసి ఇంట్లో నుంచి బయటకు వచ్చింది. చిన్నమల్లారెడ్డి గ్రామ చెరువు వద్దకు రాగానే కూతురు తప్పించుకుని పారిపోయింది. నాలుగేళ్ల కొడుకును చెరువులో తోసేసి తానూ దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అయితే రుద్రేష్ బతికే ఉన్నాడన్న ఆశతో జిల్లా ఆస్పత్రికి తీసుకురాగా.. మృతి చెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. దీంతో వారిద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి మార్చురీకి తరలించారు. కుటుంబంలో గొడవలే ఆత్మహత్యకు కారణమా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కేజీబీవీ వర్గల్‌లో ఎంఎల్‌టీ 40 సీట్లు ఉన్నాయి



**ప్రజాజ్యోతి వర్గల్** వర్గల్ మండల కేంద్రంలో కేజీబీవీ ఇంటర్మీడియట్ 2025 -26 సంవత్సరంలో ప్రారంభమవుతున్న దశలో విద్యార్థులు ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారిణి కే సునీత అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లో గ్రూపులు ఎం ఎల్ టీ 40 సీట్లు ఖాళీగా ఉన్నందున ఎవరికైనా సీట్లు కావాలనుకుంటే పాఠశాలలను సంప్రదించాలని అలాగే 6%ష్ట్ర% క్లాస్ అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని కావున సీట్లు కావాలనుకుంటే పాఠశాలలో సంప్రదించి మా పాఠశాలలో ఉన్నటువంటి ప్రభుత్వ సదుపాయాలు అన్ని రకాలుగా సౌకర్యవంతంగా ఉన్నాయని పాఠశాలలో చేరినటువంటి వారికి ఉచిత టెస్ట్ బుక్కులు ఉచిత నోట్ బుక్కులు ఉచితంగా యూనిఫాం ఉచిత బెడ్ షీట్స్ ఉచిత విద్యా బోధన విద్యార్థులకు కావలసినవి కాస్మోటిక్ చార్జెస్ ఇవన్నీ కూడా లభిస్తున్నాయని విద్యార్థులు ప్రజలందరూ ప్రభుత్వ సదుపాయాలు వినియోగించుకోవాలని వారు కోరారు

## మూడు మాసాల ఉచిత బియ్యం పంపిణీ



**ప్రజాజ్యోతి వర్గల్** వర్గల్ మండలంలోని మజీద్ పల్లి దండుపల్లి గ్రామాలలోనరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల సుపరిపాలన పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన మూడు నెలల నిత్యావసర బియ్యం పంపిణీ కార్యక్రమంచౌక ధర దుకాణాలలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి సిద్దిపేట్ నియోజకవర్గ ఇన్చార్జి బబ్బురి రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన నిర్వహిస్తున్నటువంటి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాటు స్వచ్ఛమైన సేవ చేస్తూ ప్రజలందరికీ సుపరిచితుడు సుపరిపాలకుడు అందరి మన్నలను పొందిన మహాశక్తిగా ఎదిగిన మన మోడీ గారి పాలనలో అన్ని రాష్ట్రాలలో నిరుపేదలకు కరోనాలో సైతం చౌక ధార దుకాణాలచే కేంద్రప్రభుత్వం ద్వారా ప్రజలకు ఎప్పుడూ మేలు చేసేటువంటి తత్వంతో ఆలోచనపరుడై నిత్యము పరుల సేవలో ఉ ఒడేటువంటి ఆయన 11 సంవత్సరాల పరిపాలన సందర్భంగా ప్రస్తుతం మూడు మాసాలకు సంబంధించిన చౌక ధార బియ్యం పంపిణీ చేయడం ఆనందదాయకమని మళ్లీ కేంద్రంలో బిజెపి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తూ ఇట్లాంటి వ్యక్తి మళ్లీ మనకు వెతికిన దొరకరని అందుకు ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉండి మళ్ళీ మోడీ గారిని గెలిపించుకుందామని కోరారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కారే శ్రీనివాస్ బర్కం నాగరాజు సీనియర్ నాయకులు గుడాల మనోహర్ గుప్తా మహేష్ యాదవ్ క్రిష్ణ గౌడ్ బొర్ర సంజీవులు శంకర్ గౌడ్ జంగం యాదగిరి శ్రీకాంత్ చారి కొరివి పాండు నరేష్ గౌడ్ వేలూరి జగన్ పార్స నాగరాజు బొర్ర రాజు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని మత్స్యకార సంఘాల ఆర్థిక ప్రయోజనా లే లక్ష్యం

– పెంపొందించే దిశగా చేపల కొలనుల నిర్మాణానికి ప్రాధాన్యం
– ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి
– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి )** ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో మత్స్యకార సంఘాల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా చేపట్టిన చాపకొలనుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగ తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపుని చ్చారు.శనివారం చిన్న శంకరంపేట్ మండలం మదూర్ గ్రామంలోని ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన చేప కొలనుల నిర్మాణాల పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనులలో పాల్గొనాలని మండల వారి నిర్దిష్టమైన లక్ష్యాలు ద్వారా ఫిష్ పాండ్స్ పెద్ద ఎత్తున నిర్మాణం చేపట్టడం నీటి సంరక్షణ చర్యలు చేపట్టవచ్చు అని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉ పాధి పథకంలో ఉత్సాహంగా పనిచేస్తూ భూమిలేని నిరుపేదకు ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హత పొందాలన్నారు ఉపాధి హామీ పథకం పనిచేసే దగ్గర తాగునీటి, ఇతర సౌకర్యం లు క ల్పించడం జరిగింద న్నారు ఫిష్ పాండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి గ్రౌండింగ్ చేసుకున్నట్లయితే చేపల పెంపకంతో మత్స్యకార సంఘాలకు ఆర్థిక భరోసా చేకూరుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పని నిమిత్తం బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యం

– భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 7:** మనోహరాబాద్ మండలం రామయపల్లి సమీపంలో గల కాకతీయ పైపుల కంపెనీలో శుక్రవారం పనిచేయుటకు వెళ్లి తిరిగి రాలేదని తన భార్య కాలకంటి శ్వేత తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి, కాలకంటి సురేష్ 28, తండ్రి సత్తయ్య తూప్రాన్ నివాసి గత ఆరు సంవత్సరాల క్రితం శ్వేతతో వివాహం జరిగింది ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు బ్రతుకు దెరువు నిమిత్తం రామాయపల్లి ప్రైవేట్ కంపెనీలో పనిచేయుచు జీవనం కొనసాగిస్తున్నాడు, అయితే శుక్రవారం ఉ దయం కంపెనీలో విధులు నిర్వహించే క్రమంలో వెళ్లి తిరిగి రాలేదని తన భర్త కు ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ చేసి వుండడంతో సమీప బంధువులను అడిగిన ఆచూకీ తెలియ రాలేదని తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసుగా భార్య శ్వేత ఫిర్యాదు చేసింది. తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 07:** శివ్వంపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లీం మత పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా బక్రీద్ పండుగ ఘనంగా నిర్వహించారు. శివ్వంపేట నవపేట్ గోమారం దొంతి బిజిలి పూర్ చిన్నగొట్టి ముక్కుల తదితర గ్రామాల్లో పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లీం సోదరులు ఉదయమే నూతన దుస్తువులు ధరించి మసీదులు,ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పలువురు మత పెద్దలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను పేదవాడు ధనవంతుడు అనే తేడా లేకుండా అందరం సమానమే బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించండి

– ప్రైవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాల మేలు






**ప్రజాజ్యోతి వర్గల్** వర్గల్ మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారిని సుధారాణి ఆధ్వర్యంలో ఇంటింటా విద్యార్థుల అన్వేషణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో విద్యా శిక్షణ తదితర సదుపాయాలను ప్రతి ఇంటింటా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రైవేట్ స్కూల్లో ఉన్న సదుపాయాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సదుపాయాలు మేలు రకమని తెలియజేస్తూ ప్రస్తుతం గవర్నమెంట్ స్కూల్లో అన్ని రకాల విద్యా పరికరాలతో పాటు డిజిటల్ క్లాసులు నాణ్యమైన విద్యాబోధన పుస్తకాల పంపిణీ నోట్ బుక్స్ స్కూల్ యూనిఫామ్ తదితర సదుపాయాలతో పాటు భోజన వసతి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి ప్రయోజనాలుప్రజలకు విద్యార్థులకు తెలియజేస్తూ ఉపాధ్యాయులు అందరూ గ్రామంలో ఇంటింటా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందుకు ప్రజలు ప్రభుత్వ పాఠశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ వెంకటరెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చిల్వర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

– ఒకరు మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలు





**అల్లాదుర్గం జూన్ 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ 161 జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒకరు అక్కడే అక్కడే మృతిచెందగా, ఇద్దరుకి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మహారాష్ట్రకు చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై నాందేడ్ వైపు వెళుతుండగా, చిల్వర్ 161 జాతీయ రహదారి దగ్గర బొలెరో డ్రైవర్ నిర్లక్ష్యంగా రివర్స్ తీస్తుండగా ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో నాందేడ్ కు చెందిన మహేష్ అక్కడికక్కడే మృత్యువాత పడగా, మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. వీరిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## జ్వరం సిరప్ వికటించి చిన్నారి మృతి

– మరో నలుగురు చిన్నారులు అస్వస్థత



**అల్లాదుర్గం జూన్ 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. జ్వరం సిరప్ వికటించి ఐదేళ్ల చిన్నారి మృతిచెందగా, నలుగురు చిన్నారులు అస్వస్థత గురైన సంఘటన అల్లాదుర్గంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల బంధువుల కథనం ప్రకారం, అల్లాదుర్గం గ్రామానికి చెందిన సిద్ధప్ప, భార్య సాయమ్మ లకు ఐదుగురు సంతానం, ఇద్దరు కుమారులు, ముగ్గురు ఆడపిల్లలు, ఈ చిన్నారులకు జ్వరం రావడంతో శుక్రవారం రోజు ఇంట్లో ఉన్న జ్వరం సిరప్, పిల్లలకు వేయమని భార్యకు చెప్పి భర్త బయటకు వెళ్లినట్లు బంధువులు తెలిపారు. భార్య సాయమ్మ ఐదుగురు పిల్లలకు జ్వరం మందు వేయడంతో చిన్నారులు అస్వస్థతకు గురికాగా, ఐదు సంవత్సరాల చిన్నారి ప్రియ మృతిచెందగా, మిగతా నలుగురికి చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారుల తండ్రి ఏదైనా విషపూరిత రసాయనం కలిపి ఉండవచ్చని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## బిజెపి గెలిపి లక్ష్యంగా పనిచేయాలి

– పెసరు విజయ చందర్ రెడ్డి




**పరకాల, జూన్ 07, ప్రజా జ్యోతి.** బీజేపీ పరకాల రూరల్ మండల కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయ చందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" ఆపరేషన్ సిందూర్" విజయంతో దేశ దౌత్య సామర్థ్యం మరోసారి నిరూపితమైందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వం దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా పెంచిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు 420 హామీల మోసం అని విమర్శించారు. బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి చేరుకొని ప్రజలకు మోదీ విజయాలు కాంగ్రెస్ వైఫల్యాలను వివరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు



మేకల రాజవీరు, మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి రాజేందర్ రావు, గుండబోయిన నర్సయ్య, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబూ యాదవ్, మండల ఉపాధ్యక్షులు సంతోష్ రావు, మధుకర్ రెడ్డి, పద్మ, భాస్కర్. మండల కార్యదర్శులు వసంత,నరేష్, మల్లారెడ్డి, స్వప్న నూతన కమిటీ సభ్యులు,అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో వ్రతాల సందడి

మూడలు వచ్చేస్తోంది



**ప్రజాజ్యోతి వర్గల్** ఎల్లుండి మూడాలు వస్తున్నాయని మంచి రోజుల్లోనే వ్రతాలు చేయాలని ఆలయంలో వ్రతాల సందడి విశేష పూజలు అధిక సంఖ్యలో భక్త సందోహంతో కిటకిటలాడిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నాచారం గుట్ట, వర్గల్ మండలం, సిద్దిపేట జిల్లా, నందు వేసవి సెలవులు చివరి శనివారాన్ని పురస్కరించుకుని భక్తులు అశేష సంఖ్యలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు 54, శ్రీ స్వామివారి నిత్య కల్యాణాలు 9, శ్రీ స్వామివారి నిజాభిషేకాలు 9, మంది జంటలు నిర్వహించినారు ఇట్టి కార్యక్రమంలో భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ వి. విజయరామారావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది సుధాకర్ నరేందర్ తగిన ఏర్పాటు చేశారు.

## పట్ట పగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పట్ట పగలే



విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి .అధికారుల నిర్లక్ష్యపు ధోరణి వల్ల ఇప్పటివరకు ఆన్, ఆఫ్ విధానం ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రింభవళ్లు విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. ప్రజల సమస్యల పరిష్కారించడంలో అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు సమయానికి వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు...

## కారును వెనుక నుండి ఢీ కొట్టిన మరో కారు

తప్పిన పెను ప్రమాదం



**అల్లాదుర్గం.. జూన్ 07 (ప్రజాజ్యోతి).** అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ 161 జాతీయ రహదారిపై శనివారం వెనుక నుండి ముందు ను కారు ఢీకొట్టగా.. కారులో ఉన్న వారికి పెను ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం హైదరాబాదు నుండి నారాయణఖేడ్ వైపు వెళుతున్న రెండు కార్లు, చిల్వర్ సమీపంలోని 161 జాతీయ రహదారిపై వెనక నుండి ముందటి కారును ఢీకొట్టగా పలువురికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో కారులో ఉన్న వారు ఊపిరి పీల్చుకున్నారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్ పై రైతులకు అవగాహన



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 07:** వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం,తునికి శాస్రవేత్త శ్రీనివాస్ ఆధ్వర్యం లో శివ్వంపేట మండలం గోమారం గ్రామం లో రైతులతో శనివారం నాడు సమావేశం%ఎ%నిర్వహించారు. రైతులకు పంటలపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు నేల యొక్క ఆరోగ్యం,మట్టి నమూనా సేకరణ మరియు మట్టి పరీక్షల వలన కలిగే లాభాలు వివరించడం జరిగింది.అలాగే వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించడం జరిగింది.సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు,ప్రకృతి,సేంద్రియ వ్యవసాయం, రైతులకు ఎఫ్ పి ఓ స్థాపన వల్ల కలిగే లాభాలు,వరిలో వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉ పయోగం, రైతులు విత్తనాలు కొనే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి వివరించారు.వరి పంటలో అధిక దిగుబడినిచ్చే సన్న రకాలైన కేఎన్ఎం 1638,ఆర్ఎన్ఆర్ 15048,బిపిటి 5904,దొడ్డు రకాలైన జె జి ఎల్ 24423, ఆర్ఎన్ఆర్ 28361, కే ఎన్ ఎం 118, డి ఆర్ ఆర్-75,76 రకాల గురించి తెలిపారు.నారు వేసే ముందు విత్తనా శుద్ధి కార్బెండిజం 3గ్రా/ కేజీ విత్తనం చొప్పున చేసుకోవాలి.అదేవిధంగా రసానిక ఎరువుల వినియోగం తగ్గించి జీవన ఎరువులు,సేంద్రియరులు, రసాయనిక ఎరువులు ఎకరానికి 48 కిలోల నత్రజని,20 కిలోల భాస్వరం16 కిలోల పొటాషియం మాత్రమే వాడాలి.అంతే కాకుండా వరి నాటేముందు వేర్లను జీవన ఎరువుల మిశ్రమంలో 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచి ఆ తర్వాత నాటు వేసుకోవడం వల్ల ఈ యెక్క బాక్టీరియాలు భూమిలో ఉన్న పోషకాలను కరిగించి వేర్లు తీసుకునే రూపంలోకి మారుస్తాయి. అన్నారు,ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శరవణన్,శాస్రవేత్త,జాతీయ వారి పరిశోధన సంస్థ,హైదరాబాద్,డాక్టర్ పాపారావు సైంటిస్ట్ శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి లావణ్య, నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాదవ రెడ్డి,రైతులుశ్రీనివాస్ రెడ్డ,రాజేందర్,బుచ్చిరెడ్డి, హన్మంతు రెడ్డి,సురేష్ గౌడ్,మురళి, పాల్గొన్నారు.

## దుర్గం చెరువులో ఘనంగా బక్రీద్

### భక్తిశ్రద్ధలతో బక్రీద్ సాంఘిక ప్రార్థన చేసి ముస్లిం సోదరులు





మోమిన్ పేట్ జూన్ 7 (ప్రజాజ్యోతి) : ముస్లింలకు పవిత్రమైన పండుగ బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు ఈదుగా మసీదులలో భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు చేశారు శనివారం ఉదయం మోమిన్పేట్ మండల్ దుర్గం చెరువు గ్రామంలో ఈ దగాలో ముస్లిం సోదరులు పవిత్రమైన పండుగ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా మత ప్రవక్తలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం కరుణ విశ్వాసానికి ప్రతీకగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సదరుషరీఫ్.మైతాబ్. ముస్తాఫ్.హుస్సేన్. ఫయాజ్. మోజు. మైబు. బాబా. గంతల మైబు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు చిన్నలు ఎంతో సంతోషంగా పండగ జరుపుకోవడం జరిగింది ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ నూతన ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్ బాధ్యతలు

- శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదు
- ఎస్సై ప్రశాంత్ వర్ధన్



తాండూర్ జూన్ 07 (ప్రజాజ్యోతి) : తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని పెద్దేముల్ మండల నూతన ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్ బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీధర్ రెడ్డిని సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. దీంతో టాస్క్ ఫోర్స్ విభాగంలో బాధ్యతలు నిర్వర్తించిన ప్రశాంత్ వర్ధన్ పెద్దేముల్ మండల ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ మేరకు శనివారం పెద్దేముల్ మండల పోలీస్‌స్టేషన్‌లో ప్రశాంత్ వర్ధన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎవరైనా సరే సహకరించాల్సిందేనని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధమైనటువంటి కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.అలాగే అసాంఘిక కార్యక్రమాలు, అక్రమ రవాణా, అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అంతే కాకుండా చట్టానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఎంతటి వారైనా చర్యలు తీసుకోక తప్పదని గుర్తు చేశారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన తాండూర్ బషీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు





బషీరాబాద్ జూన్ 07 ప్రజాజ్యోతి : తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో తాండూర్ టౌన్ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింహులు, మాజీ కౌన్సిలర్,జీవన్ది విశ్వనాథ్ రెడ్డి, హైదరాబాదులో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం నందు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. తాండూర్ లో వారి నివాసం నందు బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి,జీవన్గి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మునీందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బసప్ప, బాలప్ప, రాములు, భీమప్ప మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- అభిమానుల సందడి మధ్య భారీ కేక్ చేసిన రోహిత్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యేను కలిసేందుకు పోటీపడిన అభిమానులు





తాండూర్ జూన్ 07 ప్రజాజ్యోతి : తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. శనివారం రోజు తాండూరులోని ఆయన నివాసంలో పార్టీ అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం తాండూర్ నియోజకవర్గం లోని తాండూర్, తాండూర్ పట్టణం, పెద్దేముల్, యాలాల, బషీరాబాద్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, పలువురు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఐయామ్ మండలాలకు చెందిన అభిమానులు వ్యక్తిగతంగా కేకు ఏర్పాటు చేసిన అభిమానులు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో కట్ చేయించి శుభాకాంక్షలు చెప్పారు. అదేవిధంగా హైదరాబాద్ రోడ్డు మార్గంలోని జిల్లా మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్వీ, రోహితన్న యువసేన సభ్యులు రక్తందానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు చైర్మన్లు పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా దాదే వెంకట్ పటేల్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన సహపాత్రికేయులు



కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గంలో వాయిస్ స్టూడియో న్యూస్ ఛానల్ లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు, మున్నూరు కాపు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న దాదే వెంకట్ పటేల్ జన్మదిన వేడుకలు ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ దాసరి రాహుల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సహపాత్రికేయులు తెల్ల హరికృష్ణ పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, కుల్ల రాజు పటేల్, గంగరాజు, చంద్ర లతో కలసి కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరంలో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని వారు కోరారు.

# ప్రజలిచ్చిన తీర్పును కాదనలేక తప్పుడు కథనాలు

### మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి



తాండూర్ జూన్ 07 ప్రజాజ్యోతి : ఇదివరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అపజయం పాలైన తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తప్పుడు కథనాలకు తెరాలేపడని తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మెప్పు కోసం ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా ప్రజల వద్ద విశ్వాసనీయత కోల్పోయారనేది గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఒక ప్రకటనలో విమర్శించారు. తను ఎమ్మెల్యేగా ఉన్నపుడే తాండూర్ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని ఎక్కడా చూసిన తాను చేసినా అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని తప్పుడు కథనాలు రాయించడం విడ్డూరంగా ఉందన్నారు. గత 5 ఏండ్ల కాలలో కేవలం జీ.వోలు, శిలాఫలకాలకే పరిమితం అయ్యారని విమర్శించారు. అంతే కాకుండా తాండూర్ ఇండస్ట్రియల్ పార్క్ పనులు, మార్కెట్ యార్డ్ నిర్మాణం, నర్సింగ్ కళాశాల, బషీరాబాద్ మండలంలో ఇంటర్ కళాశాలలలో తరగతులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. విద్యార్థుల సౌకర్యార్థం కోసం కనీసం ఫ్యాకల్టీని కూడ నియమించాలన్న ధ్యాస కూడా గతంలో ఎమ్మెల్యే పదవిలో ఉన్న సమయంలో ఆ పనులను ఎందుకు ప్రారంభించలేకపోయారని గుర్తు చేశారు. అంతే కాకుండా తాండూర్ పట్టణ శివారులోని చిలుక వాగు, గొల్ల చెరువు పనులకు నిధులు ఎందుకు రాబట్టలేకపోయారని ప్రశ్నించారు. ప్రస్తుతం తాండూరు నుంచి హైదరాబాద్ ప్రధాన రోడ్డు పనులు బ్రహ్మాండంగా సాగుతున్నాయనేది కళ్ళు తెరిచి చూడాల్సిన అవసరం ఉందన్నారు. తాండూర్ అసెంబ్లీ పరిధిలో ఉన్న కోట్ పల్లి,జుంటుపల్లి ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయడంతో పాటు విద్య వైద్యం, రవాణ సౌకర్యం కల్పించడం కోసం అన్ని విధాలుగా అభివృద్ధి చేపట్టిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై ఓర్వలేక తప్పుడు రాతలు రాయించాడం మంచిది కాదనన్నారు. ఎన్ని తప్పుడు కథనాలు ఎన్ని అల్లికలు చేసిన ప్రజల నుంచి వచ్చే వ్యతిరేకతను అడ్డుకోలేరని గుర్తు చేశారు.

# తాండూరులో ఇసుక మాఫియా

- ఓ వెంచర్‌లో భారీగా ఇసుక నిల్వలు
- పట్టణ శివారులోనుండి ఇసుక రవాణా
- అధికార పార్టీని అడ్డుపెట్టుకొని అక్రమ దందా!



తాండూరు జూన్ 07 ప్రజాజ్యోతి : తాండూర్‌లో ఇసుక మాఫియాకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. యాలాల మండల పరిసర ప్రాంతాలలో నుండి రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలించి భారీగా నిల్వ చేసుకున్నారు. తాండూరులో ఇసుక మాఫియాని అడ్డుకునేందుకు అధికార యంత్రాంగం కళ్ళు మూసుకునట్లు కనిపిస్తుంది. దీంతో కాగ్నానదిలో భారీగా ఇసుక నిల్వలు ఉండటంతో ఇదే అదునుగా భావించిన కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు కనిపిస్తుంది. ఈ అక్రమ దందా వెనుక అధికార పార్టీ నేతల ప్రమేయం కూడ ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుందని పోలీసులకు సమాచారం ఇస్తే అసలుకే మోసం అన్నట్లు నేరుగా ఇసుక మా ప్యాకేజ్ సమాచారం పోతుందనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఓ ప్రైవేట్ వెంచర్లో సుమారు 100 ట్రాక్టర్ల కు పైగా ఇసుకను అక్రమంగా నిల్వ చేశారు. రోజు రోజుకు భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టే ప్రమాదం పొంచి ఉందని పలువురు చెప్తున్నారు. ఇసుక అక్రమ రవాణా కారణంగా భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఓవైపు ఆదేశాలు ఉంటే ఇసుక దొరకక ఇబ్బందులు పడుతున్న వారు అనేకమంది ఉన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ఇసుక అవసరం వస్తే సవాలక్ష నిబంధనలు చెప్పే అధికారులు ఇసుక అక్రమ రవాణా దారుల విషయంలో మాత్రం నోరు మెదపడం లేదనే ఆరోపణలు వున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను జప్తు చేసి ఇందిరమ్మ ఇండ్లకు తరలించాలని కోరుతున్నారు.

## రాందేవ్ రావు ఆస్పత్రికి ప్రపంచ పర్యావరణ దినోత్సవ హరిత పురస్కారం

- హరిత పురస్కారం లభించడంతో హర్షించిన రాందేవ్ రావ్ ఆస్పత్రి సీఈవో డా. యోబు



కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి) : ప్రకృతిని రక్షించే దిశగా అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా మా సంస్థ రాందేవ్ రావ్ ఆసుపత్రికి ఈ సంవత్సరం యశోద హాస్పిటల్, హెల్ప్ ఆర్గనైజషన్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా రాందేవ్ రావ్ ఆసుపత్రికి హరిత పురస్కారం లభించినందుకు ఎంతగానో హర్షిస్తున్నామని రాందేవ్ రావ్ ఆస్పత్రి సీఈవో డాక్టర్ యూబు అన్నారు. రాందేవ్ రావ్ ఆసుపత్రి తరుపున ఈ అవార్డు ని సీఈఓ డా. ఎన్ యోబు, డా.స్వాతి రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లిలో రాందేవ్ ఆసుపత్రి ని కూకట్ పల్లి ఊపిరితిత్తులు (లంగ్స్ అఫ్ కూకట్ పల్లి) గా అభివర్ణించడం జరిగిందని అన్నారు. ఈ పురస్కారం పచ్చదనం, పరిరక్షణ గురించే కాకుండా సేఫ్ బయో మేడికల్ వాడకం, ఎస్‌టిపి, సోలార్ వాడకం గురించి కూడా పరిణలోకి తీసుకొని ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాట్లు, ఆకుపచ్చ పరిసరాల ఏర్పాటులో మా సంస్థ చేసిన నిరంతర శ్రమకు ఈ పురస్కారం ఒక ప్రేరణగా నిలుస్తుందని, ఈ గౌరవం మాకు లభించినందుకు అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ మనఃపూర్వక కృతజ్ఞతలు, భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంగా పర్యావరణ హిత కార్యకలాపాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి) : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కెపిహెచ్ బి ఈద్గాలో శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ త్యాగ నిరతని చాటే ఈదుల్.. ఆదా ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకున్నారని ఆ అల్లా దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ

- ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి) : త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ ప్రతీక అని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా వద్ద ఉన్న ఈద్గా గ్రౌండ్లో ముస్లిం మైనార్టీ, ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్‌తో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా డివిజన్ లోని ప్రజలందరూ అన్ని పండుగలు కలిసిమెలసి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయినపల్లిలో ఘనంగా బక్రీద్ వేడుకలు ..





సికింద్రాబాద్/కంటోన్మెంట్, జూన్ 7 (ప్రజాజ్యోతి) : బక్రీద్ పండుగ ను పురస్కరించుకుని బోయినపల్లి లో వేడుకలను ముస్లీమ్ ఘనంగా జరుపుకున్నారు. బోయినపల్లి పెన్షన్ లైన్ ఈదఘా లో సామూహిక ప్రార్ధనలు చేసారు. అనంతరం స్మశానవాటికల్లో తమ కుటుంబసభ్యులకు సమాధులవద్ద పూలను సమర్పించి ప్రార్ధనలు చేసారు. ఈ సందర్బంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ బోయినపల్లి చౌరస్తా వద్ద ముస్లీమ్ లను ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో షకీబ్ హుస్సేన్. ఇమ్రాన్. చోటు. మౌలానా సురేష్. యాదగిరి తదితరులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ ఒకటవ వార్డ్ పరిధిలోని పెన్షన్ లైన్ లో వున్నా మజీద్ వద్ద కు చేరుకున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ముస్లిములకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు, కంటోన్మెంట్ ఆరవ వర్డ్ లో ని తాడ్ బంద్ చౌరస్తా వద్ద వున్నా మజీద్ వద్ద ముస్లిములు ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం స్థానిక బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ ముస్లిం లకు శుభాకాంక్షలు తెలిపారు.

## "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఏవో

రాయికోడ్ జూన్ 7 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని రైతు వేదికలో రేపు 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఏవో సారిక తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తల సలహాలు, సూచనల మేరకు రసాయనిక ఎరువులను, పురుగుల మందుల వాడకాలపై, ఆధునాతన వ్యవసాయం, అధిక దిగుబడులపై అవగాహన కల్పించనునట్లు కావున సద్వినియోగం చేసుకోవాలని మండల రైతు సోదరులకు విజ్ఞప్తి చేశారు.

## అతిపెద్ద జైన వ్యాపార సమ్మేళనానికి రంగం సిద్ధం

- అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు 'జితో కనెక్ట్ 2025'
- ఘనంగా కర్టెన్ రైజర్ ఈవెంట్ - ఆకట్టుకున్న ఫ్యాషన్ షో, బ్రైడల్ స్టోరీ ఎగ్జిబిషన్





శేరిలింగంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి): భారతదేశంలో అతిపెద్ద జైన వ్యాపార సమ్మేళనానికి రంగం సిద్ధమైంది. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జితో) అధ్వర్యంలో 'జితో కనెక్ట 2025' పేరుతో హైటెక్స్, హెచ్ఐసీసీలో అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు ఈ సమ్మేళనం జరగనుంది. అందులో భాగంగా ఈరోజు మాదాపూర్ లో గల నోవాటల్ లో కర్టెన్ రైజర్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాషన్ షోతో పాటు 'బ్రైడల్ స్టోరీ' నిర్వహించారు. ఫ్యాషన్ షోకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మోడల్స్ ర్యాంప్ పై చేసిన వాక్ ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ వేడుకలో జితో బిజినెస్ నెట్‌వర్క్ కింద బిజ్ కనెక్ట్, జితో గోల్ఫ్ కప్, జైన్ పావిలియన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాళ్ల బుకింగ్‌లు, స్పాన్సర్‌షిప్ అవకాశాలను అధికారికంగా ప్రారంభించారు. జితో హైదరాబాద్ చాప్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్ట్ 'ది బ్రైడల్ స్టోరీ'ని ప్రారంభించారు. జితో లేడీస్ వింగ్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక వివాహ ప్రదర్శన ప్రపంచవ్యాప్తంగా పర్యటించనుంది. ఇందులో డిజైనర్లు దీప్తి రెడ్డి, వ్రికీ అంగ్రిష్, రోజీ అహ్లువాలియా, పల్లవి జైపూర్ తమ డిజైన్‌లను ప్రదర్శిస్తున్నారు. జితో కనెక్ట్ గేమ్-చేంజింగ్ వేడుకగా నిలవనుంది. ఈ కార్యక్రమానికి హోలిడే బజార్ టైటిల్ స్పాన్సర్‌గా, శివరాజ్ లక్ష్మీచంద్ జువెల్లర్స్ జువెలర్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నాయి. ఈ సమ్మేళనం యువత, ఆవిష్కరణ, భవిష్యత్తు అనే థీమ్ ఆధారంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జితో అపెక్స్ చైర్మన్ పృథ్వీరాజ్ ఎస్ కొఠారి మాట్లాడుతూ ఎనిమిది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ సమ్మేళనం జరగనుందన్నారు. వెయ్యికి పైగా వ్యాపార స్టాల్స్ ఉంటాయన్నారు. ఆర్థిక సుస్థిరత, విద్య, సేవ అనే మూడు విభాగాలపై దృష్టి సారిస్తున్నామన్నారు. వ్యాపార వృద్ధికి, ఆర్థిక బలోపేతానికి కొత్త ప్రమాణాలు సృష్టించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. పురుషులు,మహిళలు,యువత ఇలా ప్రతిభ కలిగిన అందరికి జితో నెట్‌వర్కింగ్ ద్వారా అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.వ్యాపార విజయానికి కావల్సిన నూతన ఆవిష్కరణలు, సహకారం, చక్కటి ఫలితాల దిశగా పురోగమించేలా ప్రోత్సహిస్తుందని చెప్పారు.ఈ ఈవెంట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్‌లు (జేఐఐఎఫ్, జేఐటీఈఎం), విభాగాలవారీగా ఫోకస్ జోన్లు ముఖ్య ఆకర్షణగా ఉండనున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జితో అపెక్స్ అధ్యక్షుడు విజయ్ బండారి, జనరల్ సెక్రటరీ లలిత కుమార్ డాంగి, జితో హైదరాబాద్ చైర్మన్ రోహిత్ కొఠారి, కోశాధికారి విశాల్ అంచలియా, టీఎన్ఏపీటీఎస్ జోన్ వైస్ చైర్మన్, జితో కనెక్ట్ కన్వీనర్ బీఎల్ బండారి, జితో కనెక్ట్ కో కన్వీనర్ సుశీల్ సంచేతి, ఈవెంట్ కోఆర్డినేటర్లు రోనక్ సింఘీ, అన్కిత్ భుటోరియా పాల్గొన్నారు.

## రాజు యాదవ్ అమ్మ శంకరమ్మ మరణించడం పట్ల నివాళులు

### అర్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జూన్ 7(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, (పిఏ) నార్లకంటి రాజు యాదవ్ అమ్మ శంకరమ్మ గత 9 సంవత్సరాల నుంచి క్యాన్సర్ అనారోగ్యంతో ఇబ్బంది పడడం జరిగింది... నిన్న శుక్రవారం ఉదయం తెల్లవారుజామున క్యాన్సర్ మహమ్మరీ అనారోగ్యంతో మరణించడం జరిగింది.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి కి విషయం తెలిసిన వెంటనే 131 డివిజన్ ద్వారక నగర్ కుత్బుల్లాపూర్ లో నివాసం ఉంటున్న (పిఏ) రాజు యాదవ్ ఇంటికి వెళ్లి నార్లకంటి శంకరమ్మ మరణం పట్ల నివాళులర్పించి వారు ఎక్కడున్నా వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నాను అని అలాగే ఆ కుటుంబానికి మనోధైర్యం చెప్పి మీకు నేనెప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చి (పిఏ) రాజు యాదవ్ ను పరామర్శించడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సన్మానించిన ఫ్లెమింగ్ ల్యాబరేటరి కార్మిక సభ్యులు



కుత్బుల్లాపూర్ జూన్ 7(ప్రజాజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఫ్లెమింగ్ ల్యాబరేటరీ కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి కార్మిక ఒప్పంద అగ్రిమెంట్ కు కృషిచేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సన్మానించడం జరిగింది అనంతరం కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..**నియోజకవర్గం ప్రజలకు, కార్మిక కర్షకులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు..ఈ సమాజ మనుగడ శ్రామిక లోకంతో ముడిపడి ఉందన్నారు..రాజనీతిజ్ఞుడిగా ప్రజలకు సేవచేస్తూ, కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యలపై పోరాడుతనన్నారు..ఈ కార్యక్రమంలో అడ్వైసర్ మల్లేశం, జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వరా రావు, కార్మిక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# జగిత్యాల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో బక్రీద్

### ఈద్గాలు,మస్జీద్ ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

జగిత్యాల టౌన్ ,జూన్ 7, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలో ఈద్గాలు, మసీదుల వద్ద బక్రీద్ ప్రార్థనలు ప్రశాంత



వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా కేంద్రం తో పాటు కోరుట్ల ,మెట్ పల్లి లో గల పలు ఈద్గా ల వద్ద జరుగుతున్న ప్రార్థనలు ఎస్పి స్వయంగా పరిశీలించారు.ఈద్గా, మసీదుల వద్ద ప్రార్థనలకు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముస్లింల త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ అని అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ జరుపుకుంటున్న ముస్లింలకు
ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ వెంట డిఎస్పీలు రఘు చందర్, రాములు, సిఐ లు వేణుగోపాల్, సురేష్, అనిల్ కుమార్ ఎస్.ఐలు ఉన్నారు

# కోట దుర్గమ్మ మరణం తీరని లోటు

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి), జూన్ 7:
కోట దుర్గమ్మ మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని సమతా సైనికదళ్ రాష్ట్ర నాయకులు , సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం సమతా సైనిక ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కోట దుర్గమ్మ సంతాప సభలో దుర్గం నగేష్ దళిత సంఘాల



ప్రజాసంఘాల నాయకులతో, కలిసి కోట దుర్గమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు, జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోట దుర్గమ్మ తన బిడ్డ కొడుకు చీమల ఆనంద్ ను చిన్నతనం నుండే పెంచి పెద్ద చేసి ప్రయోజకున్ని చేసిందని అన్నారు. చీమల ఆనంద్ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆశయాల సాధనకు నిర్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు. సమాజ సేవలో భాగంగా తాము సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో ఆనంద్ అందర్నీ కోఆర్డినేషన్ చేస్తూ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. మంచి సమయస్ఫూర్తి కలిగిన ఆనంద్ తమకు అందించిన కోట దుర్గమ్మకు రుణపడి ఉంటామని తెలిపారు. కుల మత వర్గ బేధం లేకుండా బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మార్గంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. చీమల ఆనంద్ కుటుంబానికి సమతా సైనిక దళ్ , సమతా ఫౌండేషన్ ల ద్వారా ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నరసయ్య, నేతకాని మహర్ సంఘం రాష్ట్ర యూత్ నాయకులు రామటెంకి నవీన్ మాల మహానాడు సీనియర్ నాయకులు ముక్క సుదర్శన్, అంబేద్కరిస్ట్ కేవల్ బహుజన్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర నాయకులు పేగ నరేష్, గాయకుడు జనగామ రాజన్న, రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పరకాల లక్ష్మీనారాయణ, సభ్యులు డాక్టర్ నంబయ్య, ఐఎఫ్టియు నాయకులు రామటెంకి మల్లేష్, సమతా సైనిక దళ్ నాయకులు జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, సానపురి శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్, బండారి రాజేందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు బూడిద మహేందర్, చీమల ఆనంద్ బంధుమిత్రులు, నేతకాని, మాల, మాదిగ, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి లో రిజర్వేషన్ల అమలుపై సమీక్ష

గోదావరిఖని , జూన్ 7 (ప్రజా జ్యోతి)

సింగరేణి ఆర్జీ1 జియం కార్యాలయంలో యస్.సి. (షెడ్యూల్ క్యాస్ట్) రోస్టర్ పరిశీలన కమిటీ సభ్యులు యస్.సి ల పదోన్నతుల పై రోస్టర్ రికార్డ్ ల రిజర్వేషన్లు పాటిస్తున్నరా అనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆర్జీ1 జియం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సింగరేణి కార్పొరేట్ యస్.సి.సంఘం అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వర్ రావు,యస్.సి.సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం యస్.సి సంఘం వారి బృందం ఆర్.జి -1 ఏరియాలో యస్.సి ఉద్యోగులకు కేటాయించిన రిజర్వేషన్ విధానం సరిగా అమలుకావడం,ప్రమోషన్లకు సంబంధించి తగిన సూచనలు,సలహాలు అందజేశారు.రోస్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా యస్.సి సంఘం అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ యస్.సి బ్యాక్ లాగ్ పోస్టులను పూర్తి నిబద్ధతో యస్.సి లకే కేటాయించాలని,ఏరియా లెవల్ లో గనులలో ఖాళీ గా ఉన్న పోస్టులకు పరిక్షలు నిర్వహించి భర్తీ చేయాలని,కోటా ప్రకారం ఉన్న గనిలో లేకుంటే మిగిలిన గనుల నుండి తీసుకొని ఆ పోస్ట్ లను ఫుల్ ఫీల్ చేయాలనీ తెలిపారు.యస్ సి చీఫ్ లైజన్ అధికారి దుర్గం రాంచందర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యస్.సి ఉపాధ్యక్షులు యం.వి రావు,ఆర్జీ1 పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్,హన్మంత రావు,ఎస్.సి డిప్యూటి జనరల్ సెక్రటరి కను కుంట్ల తిరుపతి,ఆర్జీ1 యస్.సి లైజన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు,ఎస్సిఎస్టి కన్వీనర్ ఆరేపల్లి హరీష్,ఈర్ల రాజేష్,చొప్పదండి ప్రభాకర్,మేదరి కుమార్,మహంకాళి తిరుపతి,రామగిరి వెంకట స్వామి,శివసాయి,తిరుపతి,గడ్డం శంకర్,పెగడపల్లి సుభాష్ పాల్గొన్నారు.



# ఇది ఖాళీ కడుపు తొక్కిసలాట కాదు..!

జగిత్యాల, జూన్ 07, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ విద్య వేత్త గంప నారాయణ కుమారుడు పలు అవార్డు లు గ్రహీత, ఔషధ శాస్త్ర వేత్త గంప విజయ్ కుమార్ మా ప్రతినిధితో మాట్లాడుతూ ప్రపంచంలో అనేక పేద దేశాల్లో, ప్రజలు తమ ప్రాణాలను మౌలిక అవసరాల కోసం త్యాగం చేస్తుంటారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న సమాజాల్లో %-% ఒక్క గిన్నె అన్నం కోసం, ఒక గ్లాసు నీరు కోసం, సరైన వైద్యం కోసం కూడా ప్రజలు గుంపులుగా గుమికూడి, ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకుపోతున్నారు. అలాంటి చావులు చనిపోయిన వారికే కాదు %-% మానవతకే ఒక తార్కాణం.
కానీ మన భారత్‌లో %-% ఒక వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంలో %-% కేవలం వినోదం, ఆటలు, సంబరాల కోసం జరిగే తొక్కిసలాటలు విచారకరమైన వాస్తవం.
ఇది ఒక సామాజిక శిశిరానికి సంకేతం.
ప్రాణాలకు ప్రమాదమేమీ లేని సందర్భాల్లో %-% టికెట్ తీసుకోవడానికి, సెలబ్రిటీని చూడడానికి, కొత్త సినిమా చూడడానికి %-% ఎగబడే గుంపులు మనలోని అజ్ఞతను చూపుతున్నాయి.
క్రికెట్ స్టేడియం వద్ద చనిపోయిన వారు
ప్రార్థన స్థలాల్లో గుంపులో పడి మృత్యువాత పడ్డవారు సినిమా హాల్స్ వద్ద తొక్కిసలాటలో పడిన యువత సెల్ఫీ కోసం నదిలో పడి మృత్యువుకు లోనైన వారు టిక్‌టాక్ వంటి షార్ట్ వీడియోల కోసం ప్రమాదకర విన్యాసాలు చేసి ప్రాణాలు పోగొట్టుకున్న వారు రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తూ ప్రమాదంలో చిక్కిన యువకులు ఇవన్నీ మనకు తీవ్ర ఆలోచనకు కారణం కావాలి. ఇంత ఉత్సాహం... నిజంగా అవసరమైన దిశలో వెళ్తుందా?
ఈ చావులు ఏమైనా దేశానికి ఉపకరించాయా? వారు దేశాన్ని కాపాడిన సైనికులా? పరిశోధనలో, విజ్ఞానంలో విశ్వమంతటా గౌరవం తెచ్చిన విజేతలలా?
నోబెల్ బహుమతి గెలిచిన శాస్త్రవేత్తలలా?
సంభావ్యమైన సమాధానం ం కాదు.




గెలుపు అనేది స్ఫూర్తిదాయకమైనది. కానీ, గెలుపు కోసం ప్రాణాలను పణంగా పెట్టే స్థితికి వెళ్లడం మన బుద్ధి ప్రశ్నించాల్సిన విషయం. వినోదం అవసరమే. ఉత్సాహం అవసరమే. కానీ అది అభివృద్ధికి దారితీసే దిశలో ఉండాలి. మనల్ని మేధావులుగా, నేతలుగా, సృజనాత్మక వ్యక్తులుగా తీర్చిదిద్దే దిశలో ఉండాలి.మన సమాజంలో మార్పు రావాలంటే, అది మన దగ్గర నుంచి మొదలవ్వాలి.
ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉంది %-% తమ ప్రవర్తనతో, నిర్ణయాలతో సమాజానికి మంచి మార్గదర్శకులు కావాల్సిన అవసరం ఉంది.
మన జీవితంలో సెలబ్రేషన్లు ఉండాలి. కానీ... ఆ సెలబ్రేషన్లు ఎవరి ప్రాణాలపైనా పడి పోరాదు. మనం మారనంత వరకు... మ న దేశం మారదు. మన ఆలోచనలు మారనంత వరకు... పాలన మారదు. మన ప్రవర్తన మారనంత వరకు... మన జీవితాల గమ్యం మారదు. అందుకే, ఆత్మపరిశీలన చేసేదుకు ఇది సరైన సమయం. మన గమ్యం ఏమిటో, మన బాధ్యత ఏంటో గుర్తించుకుందాం.
బతకడం గొప్పది. కానీ... బాధ్యతగా బతకడమే అసలైన గెలుపు.

# ఆహారాన్ని వృథా చేయకండి

### డాక్టర్ గంప విజయ్ కుమార్

### ఆహార భద్రత మన బాధ్యత, మన భవిష్యత్తు

జగిత్యాల రూరల్, జూన్ 07, ప్రజాజ్యోతి:
ప్రతి సంవత్సరం%శీ% జూన్ 07 న ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం జరుపుతున్నారు ఈ ఆహార భద్రత ను గురించి గంప విజయ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఉత్పత్తి అయ్యే ఆహారంలో సుమారు మూడో వంతు వృథా అవుతోంది. భారతదేశంలో మాత్రమే, ప్రతి ఇంటిలో సగటున ఏడాదికి 50 కిలోల ఆహారం వృథా అవుతుందని ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొంది
ఆహార వృథా ప్రభావం
పర్యావరణంపై ప్రభావం: ఆహార వృథా వల్ల నీరు, నేల, శ్రమ వంటి వనరులు వృథా అవుతాయి. ఇది గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను పెంచి వాతావరణ మార్పులకు దోహదం చేస్తుంది.
ఆర్థిక నష్టం: వృథా అయ్యే ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి ఖర్చు చేసిన డబ్బు, శ్రమ వృథా అవుతుంది.
సామాజిక ప్రభావం: ఒకవైపు కోట్లాది మంది ఆకలితో బాధపడుతుంటే, మరోవైపు ఆహారం వృథా అవుతోంది.
ఆహార వృథా నివారణకు సూచనలు
ప్లేట్లో తినగలిగినంత మాత్రమే వడ్డించుకోండి: అవసరానికి మించి వడ్డించుకోవడం వలన వృథా పెరుగుతుంది.
మిగిలిన ఆహారాన్ని సద్వినియోగం చేయండి: మిగిలిన ఆహారంతో కొత్త వంటకాలు తయారు చేయండి లేదా అవసరమైన వారికి పంచండి.
షాపింగ్‌కు ముందు జాబితా తయారు చేయండి: అవసరమైన వస్తువుల జాబితా తయారు చేసి, వాటినే కొనుగోలు చేయండి.
ఆహార నిల్వలను సరిగ్గా నిర్వహించండి: ఫ్రిజ్‌లో నిల్వ చేసే ఆహారాలను సరైన ఉష్ణోగ్రతలో ఉంచండి.
ప్లేట్లో మిగిలిన ఆహారాన్ని వదలకుండా తినండి: ప్లేట్లో మిగిలిన ఆహారాన్ని వదలకుండా తినడం ద్వారా వృథా తగ్గించవచ్చు.



ఆహారాన్ని వృథా చేయకుండా ఉండటం మనందరి బాధ్యత. ఇది పర్యావరణాన్ని కాపాడటంలో, ఆకలితో బాధపడుతున్నవారికి సహాయం చేయటంలో, మరియు మన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచటంలో సహాయపడుతుంది.
మనం చేసే చిన్న మార్పులు పెద్ద మార్పులకు దారి తీస్తాయి. ఆహారాన్ని గౌరవించండి, వృథా చేయకుండా ఉండండి.

# రోడ్ల నిర్మాణం,మౌలిక సదుపాయాల కల్పనే కేంద్ర ప్రభుత్వం ధ్యేయం

- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.31 కోట్లతో ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం

కరీంనగర్ రూరల్,జూన్ 07 ,ప్రజాజ్యోతి:
కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పని చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు,కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ లో 9 లక్షల 50 రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొత్తం పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా రోడ్లను నిర్మిస్తున్నాం. ఈసారి ఈ పథకం కింద దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయి.ఈ కొత్తపల్లి మండలంలో రోడ్ల నిర్మాణం కోసం ఈ ఏడాది 74 లక్షల రూపాయలను విడుదల చేశారు. అందులో భాగంగా ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం



కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది."అని పేర్కొన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి (సిఆర్ఐఎఫ్) కింద రూ. 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించామన్నారు.తెలంగాణలోనే అత్యధికంగా సిఆర్ఐఎఫ్ నిధులను తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లను నిర్మించగలగడం సంతోషంగా ఉందన్నారు.ఇవిగాకుండా ప్రధానమంత్రి సడక్ యోజన కింద వందల కోట్లను ఖర్చు చేసి మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు."కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే...."జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం... కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.అతి త్వరలోనే కరీంనగర్- జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నం"అని పేర్కొన్నారు. ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే నిధులతో రాజీవ్ రహదారిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు.అయితే ప్రస్తుతం స్టేట్ హైవేగా ఉన్న ఈరోడ్డు మెయింటెనెన్స్ కు సంబంధించి కాంట్రాక్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడుకుని సమస్యను సెటిల్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే వెంటనే రాజీవ్ రహదారిని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి,మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి అంజనీకుమార్,సీనియర్ నాయకులు జవ్వాజి రమేష్,కట్ల శ్రీనివాస్,కడారి శ్రీనివాస్,సోమినేని కరుణాకర్ మీరు మల్లేశం ఇల్లందుల ఆనంద్ బైరెడ్డి వంశీ బోనాల నరేష్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు,

# ఉపాధ్యాయులచే బడి బాట కార్యక్రమం

### అంగన్వాడీ టీచర్లు సహకారంతో మొదటిరోజు బడి బాట విజయవంతం

జగిత్యాలరూరల్, జూన్07,ప్రజాజ్యోతి:
జగిత్యాల రూరల్ మండలం జాభితపూర్ గ్రామంలో బడిబాట




కార్యక్రమంను నిర్వహించారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శేషాచలపతి మాట్లాడుతూ
రాష్ట్ర విద్యా శాఖ సూచనల మేరకు శనివారం రోజున జిల్లా పరిషత్ హై స్కూల్ ,ప్రాథమిక పాఠశాల ఇరు పాఠశాల ల ఆధ్వర్యంలో జాబితా పూర్ లో బడిబాట ప్రారంబించడం జరిగింది అని అన్నారు అంగన్వాడి టీచర్స్ సహకారం తో ఇంటింటికి తిరిగి, కరపత్రాలు ఇస్తూ, మా ప్రభుత్వ పాఠశాల లో ఉండే సదుపాయాల గురించి వివరంగా తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే లభించే సౌకర్యాలు వాటి ప్రాముఖ్యతలను వివరిస్తూ ప్రతి ఒక్క తల్లిదండ్రులకు తెలియచేస్తూ ప్రభుత్వ బడికి వచ్చే విధంగా అవగాహన కలిపిస్తూ బడి బాట కార్యక్రమంను నిర్వహించారు అలాగే అత్యధిక విద్య అర్హతలు కలిగిన, ఎక్కువ అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా భోదన పిల్లలకు చక్కని వాతావరణం లో ఆహ్లాదకరమైన ఆట పాటలతో పిల్లల కు ఏవిధంగా చదువును చెప్పితే అర్థం చేసుకుంటారో స్ట్రెస్ లేకుండా విద్య బోధన జరుగుతుందని అలాగే పిల్లలు ఏ రంగంలో ఎక్కువ దృష్టి ఉందొ తెలుసుకొని వాటిపై కూడా శ్రద్ధ వహించి ముందుకు పోతున్నాము అని స్కూల్ పిల్లల్లో నాలెడ్జ్ కొరకు కిజ్ పోటీలు సైన్సు ఫెయిర్ లను నిర్వహిస్తున్నాము అని ప్రధాన ఉపాధ్యాయులు శేష చలపతి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు అమరేశ్వరి, రాజసాగర్, రాజు, శ్రీనివాస్,.శ్రీనివాస్ , అటెండర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని , జూన్ 7 (ప్రజా జ్యోతి)

సింగరేణి లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్పొరేట్ ఆదేశాల మేరకు శనివారం ఆర్జి1 జియం కార్యలయంలో జరిగిన ఈ వేడుకలకు ఆర్జీవన్ జిఎం డి.లలిత్ కుమార్ హాజరై కార్యాలయ ఉద్యోగులకు జనపనారా సంచులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఇందుకోసం ప్రతి ఒక్కరు తప్పని సరిగా పర్యావరణ పరిరక్షణకు పాటు పాడాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితిలో భూతాపం విపరీతంగా పెరిగిపోతుందని,దీని నివారణకు అధిక మొత్తంలో మొక్కలను నాటలని,మనం పీల్చే గాలి తాగే నీరు,పంచ భూతాలను ఏ విధంగా కలుషితం చేస్తున్నామో ఒక్క సారి ఆలోచించాలని,వాటిని కలుషితం కాకుండా నివారించి పర్యావరణాన్ని,ప్రకృతిని కాపాడుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరు గుడ్డ సంచులు వాడాలని,పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించాలని కోరారు.ప్లాస్టిక్ సంచుల వలన మానవులకే కాకుండా ప్రాణులకు కూడా ప్రమాదం జరుగుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి తమ వంతు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలొ ఆర్జి1 ఎస్ ఓటు జీయం గోపాల్ సింగ్,ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,సిఎంఓఏఐ ప్రతినిది శ్రావణ్ కుమార్,ఏఐటియుసి ప్రతినిది రాజు,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఇతర అధికారులు దాసరి వెంకటేశ్వర్ రావు,కర్ణ,ధనలక్ష్మి బాయి,లక్ష్మి రాజం,బీమా,సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గొన్నారు.



# మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురు అరెస్ట్.

## రిమాండ్ కు తరలింపు పోలీస్ కమిషనర్.

సత్తుపల్లి జూన్07(ప్రజా జ్యోతి).

విధినిరవహణలో వున్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళ ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం
తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు తో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హోటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హోటల్ యజమాని అయిన మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు
చేయగా,క్రైమ్ నెంబరు 102/2025 యు /ఎస్329(4), 296(%ఎ%), 79, 189 (2) ఆర్/డబ్ల్యు 190 బిఎన్ఎస్ కేసు నమోదు చేసి, అట్టి కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికి ఎస్సై వెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు,తన అనుచరులతో మరల హోటల్ వద్దకు వచ్చి సాక్ష్యాలుగా ఉన్న హోటల్ సిబ్బందిని మరియు యజమానిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హోటల్ నడవనివ్వనని హోటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని, న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో హోటల్ వద్దకు వెళ్ళగా ఎస్సై ఎదురుగానే రాయల రామారావు (రాము) తో పాటు అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని, వారిని అక్కడి నుండి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్సై వారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామారావు మరియు అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి విధులకు ఆటంకపరుస్తూ, దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్-103/2025 యు1 ఎస్74, 189, 191 (2), 195, 132, 351(2) 2/2 190 బి ఎన్ ఎస్ సీ 7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం 10మందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందుతుడు రాయల




రామారావు తో పాటు మొత్తం ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావు పై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు.

# బాబు తాజా గోంగూర కావాలి ఇస్తావా...

సత్తుపల్లి జూన్ 07(ప్రజా జ్యోతి).

బాబు తాజా గోంగూర కావాలి అంటూ ఒక విఐపి మహిళ పోస్ట్ ఆఫీస్ ముందు ఫుట్ పాత్ లో ఆకుకూరలు అమ్ముకుంటున్న ఓ వ్యక్తి దగ్గరికి వచ్చి తాజా గోంగూర కావాలి అనే మాటకు, ఆకుకూరలు అమ్ముకునే వ్యక్తి ఒక్కసారిగా లేచి నిలబడి



చూడగా,ఆమె ఎవరో కాదు ఒక ప్రముఖ డాక్టర్, సేవా కుటుంబంలో కోడలుగా వచ్చిన సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,స్వయంగా ప్రతిరోజు ఆమె కూరగాయలు కొనుగోలు చేసి ఇంటికి పట్టుకెళుతుంది. శనివారం స్వయంగా ఆమె చిరు వ్యాపారి దగ్గరకు వచ్చి కూరగాయలు కొనుగోలు చేసి వ్యాపారం ఎలా సాగుతుంది,ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ ప్రతిరోజు ఒక చిరు వ్యాపారి దగ్గర ఏదో ఒకటి కొనుగోలు చేసి వారి తోటి ఆత్మీయ పలకరింపు చేపడుతుంది. వారి సాధక బాధలను తెలుసుకుంటూ ముందుకు సాగుతూ, ఖాళీ సమయంలో పేషంట్లకు సేవ చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ,నిరుపేదలకు ఏమి చేయాలంటూ ఆలోచిస్తూ అభివృద్ధి పథంలో సత్తుపల్లి నియోజకవర్గం ముందంజలో ఉంటుంది. ఇలా ప్రతిరోజు ఏదో ఒక వ్యాపారి దగ్గరకు వచ్చి కొనుగోలు చేస్తుంటే చూసిన వారందరూ అభినందనలు తెలియజేశారు.

# స్టెప్ అప్ డాన్స్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా.

సత్తుపల్లి జూన్07( ప్రజా జ్యోతి).

పట్టణంలోని కళాభారతి వేదికలో స్టెప్ అప్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆటపాటలతోటి సందడి సందడిగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాన్స్ అకాడమీ సమ్మర్ క్యాంప్ చిన్నారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఏదో ఒక కల,నైపుణ్యం కలిగి ఉండటం ఎంతో ఉపయోగమని, ఇలా క్యాంపులు ఏర్పాటు చేసి పిల్లలకు ఒక క్రమశిక్షణ మార్గం చూపించినవారు అవుతున్నారని స్టెప్ అప్ డాన్స్ అకాడమీ వాళ్లకు అభినందనలు తెలియజేశారు. అనంతరం డాన్స్ లో పాల్గొన్న చిన్నారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు చిన్నారులు, మణి పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చి దిద్దండి... ఎంఈఓ రాజేశ్వరరావు.

సత్తుపల్లి జూన్07(ప్రజా జ్యోతి).

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ బడి బాటలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉ



పాధ్యాయులు సంయుక్తంగా బడిబాట కార్యక్రమం శనివారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖా ధికారి యన్ రాజేశ్వర రావు పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ మరియు అనేక ఇతర సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని తలిదండ్రులకు తెలిపారు. ఈ సౌకర్యాలు ఉపయోగించుకుని వారి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.
ఎన్టీఆర్ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీర్ల సరోజినీ గత నెల మే 31 తో రిటైర్ అయినప్పటికీ గ్రామ సభ, బడి బాట కార్యక్రమంలో పాల్గొంటూ అడ్మిషన్స్ పెంచుతూ ఉపాధ్యాయ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు
ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుకృష్ణారావు,సత్యనారాయణరెడ్డి , పద్మావతి, హరిలాల్ మరియు ప్రాథమిక పాఠశాలనుండి సుధాకర రెడ్డి,శేషు, నరసింహా రావు,వెంకటేష్, లక్ష్మీ కాంతమ్మ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్... ఎమ్మెల్యే రాగమయి.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు.

సత్తుపల్లి జూన్07(ప్రజా జ్యోతి).

ముస్లింలకు అతి పవిత్రమైన పండుగ బక్రీద్ వేడుకలను పట్టణంలోని జవహర్ నగర్ లో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ముస్లింలు అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు



తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ చాలా పవిత్రమైనదని, ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండేందుకు నిరుపేదలందరికీ మాసం పంపిణీ చేసి అందరి సంతోషాలు ఉండే విధంగా జరుపుకునే పవిత్రమైన పండుగ అని అన్నారు. దీని వలన ప్రతి ఒక్కరిలో ఉదార స్వభావం,దాతృత్వం పెరుగుతుందని తెలియజేశారు. ముస్లిం ల అందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉన్నదని,అభివృద్ధిలో కచ్చితంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. అల్లా ఆశీస్సులు అందరు పై ఉండి మీరు కోరుకున్నది జరిగి,అభివృద్ధిలో ముందు ఉండి,మరొకరికి సాయం చేసే దిశగా ఉండాలని,అల్లా ఆశీస్సులు అందరు పై మెండుగా ఉండాలని వేడుకొన్నారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా,రఫీ, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, గ్రాండ్ మౌలాలి,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# చౌటపల్లిలో కబరస్తాన్ ఆక్రమణ

## 200 సంవత్సరాల సమాధుల ధ్వంసం

## మనోభావాలు దెబ్బతిన్నాయని ముస్లింల నిరసన చర్యలు తీసుకోవాలని డిమాండ్

పాలేరు జూన్07 ప్రజా జ్యోతి

కూసుమంచి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో కబరస్తాన్ (ముస్లింల స్మశాన వాటిక) స్థలాన్ని ఆక్రమించారని శనివారం ముస్లింలు నిరసన తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థన అనంతరం సమాధుల వద్ద నివాళులు అర్పించడానికి వెళ్లగా విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ గత రెండు వందల సంవత్సరాలుగా చౌటపల్లి , పోచారం గ్రామాలకు చెందిన ముస్లింలు మృతి చెందిన వారిని ఇక్కడే ఖననం చేస్తూ వస్తున్నారు అని తెలిపారు. ఖబరస్తాన్ పక్కనే ఉన్న భూ యజమాని ఆక్రమించి సమాధులను జెసిబి లతో ధ్వంసం చేసి ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆక్రమించిన స్థలానికి ఫెన్సింగ్ కూడా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. వెంటనే ఆక్రమణలను తొలగించి స్థలం సరిహద్దులు గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని ముస్లింలు కోరారు. విషయంపై స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి విన్నవించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లింలు మస్తాన్ ,మహమూద్, మీరా పాషా, ఖాజా పాషా ,జాన్ పాషా, అబ్దుల్ ఘని ,పాషా,



ఆక్రమణలు తొలగించి చర్యలు తీసుకోవాలని సిపిఎం గ్రామ కార్యదర్శి కందాల సుందర్ డిమాండ్ చేశారు.ఈ అల్తాఫ్ ,జాఫర్, రషీద్, జాంగిర్ అలీ , ఖాసీం అలీ, నసీరుద్దీన్, నయీమ్ పాషా , ఖాదర్ పాషా ,తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పై అపోహలు వద్దు

- **ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం**
- **విద్య, వైద్య రంగానికి రూ223, 42 కోట్ల నిధులు వెచ్చించాం**
- **4787 కోట్లు ప్రతిపాదనలు పంపాను**
- **800 మెగావాట్ల థర్మల్ కేంద్రం, మైలారం రాగి గనులు**

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్7,ప్రజా జ్యోతి :

ఇటీవల కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత కొంతమంది ప్రజలలో కార్పొరేషన్ పై ఉన్న సందేహాలను కొత్తగూడెం శాసన సభ్యులు సాంబశివరావు నివృత్తి చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ పై ప్రజలు ఎలాంటి అపోహాలు పడవద్దు అని, కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పడినప్పటికీ పాల్వంచ నామకరణం ఎప్పటి మాదిరిగానే ఉంటుందన్నారు. శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పడటం వల్ల కొత్తగూడెం పట్టణంతో పాటు పాల్వంచ పట్టణానికి కూడా అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ ముఖ్య కార్యాలయాన్ని కూడా పాల్వంచలోని ఏర్పాటు చేసేందుకు తాను ప్రయత్నం చేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని , మౌలిక వసతులు ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని, విద్య, వైద్య రంగానికి రూ223, 42 కోట్ల నిధులు రచించామన్నారు. 47,87 కోట్ల ప్రతిపాదనలు కూడా పంపేమని, రహదారులు తాగునీటి సౌకర్యంపై దృష్టి సారించామన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్, ఎర్త్ యూనివర్సిటీ, ఔటర్ రింగ్ రోడ్ మంజూరు ప్రధానమైన వీటిని సాధించగలిగామన్నారు. అదేవిధంగా పాల్వంచ కేంద్రంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రంతో పాటు, మైలారం రాగి గనులు, ఎయిర్ పోర్టు ఏర్పాటు చేసేవరకు తాను విశ్రమించానన్నారు. అదేవిధంగా సీతారామ ప్రాజెక్టు నీటితో జిల్లా పైర్లను తడిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజన చట్టాలకు ఎలాంటి ముప్పు ఉండబోదని, పాల్వంచకు ఉన్న గుర్తింపును కాపాడే బాధ్యత తనదేనన్నారు. కొత్తగూడెం పాల్వంచ పట్టణాల అభివృద్ధికి గాను పంచాయతీ రాజ్ నుండి 65 కోట్ల నిధులు మంజూరైనవని, అదేవిధంగా 25,5 కోట్ల నిధులు కోసం అనుమతులు వచ్చి ఉన్నాయన్నారు.




ఇరిగేషన్ నుండి 59,5 కోట్ల నిధులు మంజూరైనవని, నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 24 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందని, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 15 ఎకరాలకు మాత్రమే నీరు అంది విధంగా నిర్మాణం జరుగుతుంది కానీ తన ప్రతిపాదనలతో అదనంగా మరో 25 వేల 409 ఎకరాలకు సాగునీరు అందే విధంగా చేస్తున్నామన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ కు 11.8 కోట్ల నిధులు చర్చించామని, మరో ఆరు కోట్ల నిధులు పైప్ లైన్ నిర్మాణానికి అవసరం ఉందని ప్రతిపాదనలు కూడా పంపించామన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా డయాలసిస్ బెడ్లు కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్నాయని, కొత్తగూడెం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో 15 డయాలసిస్ యూనిట్లు ప్రస్తుతం నడుస్తున్నాయని, అదనంగా మరో ఐదు డయాలసిస్ సెంటర్లకు ప్రతిపాదనలు పంపి నట్లు తెలిపారు. పాల్వంచ ఆసుపత్రిలో వివిధ విభాగాల పరికరాల కొనుగోలుకు 80 లక్షల వెచ్చించామని, కొత్తగూడెం కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు, త్వరలోనే కొత్తగూడెంలో నిలిచిపోయిన 76 జీవో అమలకు, అదేవిధంగా పాల్వంచలో 444,727,817,999 సర్వే నెంబర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం వస్తుందని, పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలలో ఆటోనగర్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ కు 9, 23 కోట్ల నిధులు మంజూరైనవని, 55,3 కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపామన్నారు, అదేవిధంగా జియో లాజికల్ పార్క్ ఏర్పాటుకు, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నామన్నారు. ఐటి హబ్, ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పాత్రికేయులకు బిపిఎల్ కింద ఇంటి స్థలాలను కేటాయించి తీరుతానని ఈ సందర్భంగా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పు శెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, వెంకన్న, చెరుకూరి శేఖర్, ఆవుల సతీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి లో భక్తిశ్రద్ధలతో బక్రీద్

భద్రాచలం టౌన్, జూన్ 7, ప్రజాజ్యోతి :
బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీ ఈద్గా లో వేలాది మంది ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ సహనం, త్యాగానికి ప్రతీకగా నిలిచేది బక్రీద్ పండుగ అని వ్యాఖ్యానించారు. భారతదేశ ప్రజలందరూ



సుఖశాంతులతో వర్ధిల్లాలని, మతసామరస్యాన్ని కలిగి ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. పహల్గాం ఘటన నిరసిస్తూ భద్రాచలంలో ముస్లిం సోదరులు ప్రదర్శించిన ఐక్యతను గుర్తు చేశారు. భారతదేశం లౌకిక దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, షఫీ, అజీమ్, సలీం, అక్బర్, సర్ఫరాజ్, అలీం ఖాన్, ఆలీ పాషా, మస్తాన్, నవాబ్, అక్బర్, రహీం,ముజమిల్,సలీం, కరీముల్లా,పాష, అసద్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టులపై వివక్షత సరికాదు

భద్రాచలం టౌన్, జూన్ 7, ప్రజాజ్యోతి :
తాము చేస్తున్న వృత్తిపట్ల నిబద్ధతతో పని చేస్తున్న దళిత జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ అన్నారు. భద్రాచలం మాల మహానాడు పట్టణ కమిటీ బర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఎంసి కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఆలయంలో జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన కొంతమంది దళిత జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే విధంగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. . ఇటువంటి ధోరణి మానకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఆలయంలో జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన కొంతమంది దళిత జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే విధంగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసంమని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి ధోరణి మానకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.



# ఐటీడీఏ పిఓ బి రాహుల్ చొరవ

భద్రాచలం, జూన్ 7, ప్రజాజ్యోతి :

గిరిజనుల పోడు పట్టా భూముల్లో సాగు సాధ్యమయ్యేలా విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు



భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లోని కొండరెడ్ల గ్రామాల్లో ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. వినాయకపురంలో 5.975 హెక్టార్లకు, గురువాయిగూడెంలో 0.375 హెక్టార్లకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయనున్నారు. దీనిద్వారా 45 మంది గిరిజన రైతులకు మేలు జరగనుంది. ఫారెస్ట్ అనుమతులు ఇప్పటికే వచ్చాయి. విద్యుత్ శాఖ సర్వే కొనసాగుతోంది. రెవెన్యూ సమస్యలు లేకుండా పనులు వేగంగా సాగుతున్నాయి. ఇది రాష్ట్రంలో ఈ విధంగా ప్రారంభమైన మొదటి ప్రాజెక్టుగా నిలుస్తుంది. పంటల సాగు కోసం మోటార్లు నడిపే అవకాశం కల్పించేందుకు విద్యుత్ లైన్ కీలకంగా మారనుంది. పోడు భూములను సస్యశ్యామలంగా మార్చే దిశగా ఇది గిరిజన రైతులకు మార్గదర్శకంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## బీర్కూర్‌లో ఘనంగా బక్రీద్ పండుగ

ప్రజా జోతి, బీర్కూర్ జూన్ 7:
బీర్కూర్ లో శనివారం రోజున బక్రీద్ పండుగ ఘనంగా జరిగింది. ముస్లిం సోదరులు





బీర్కూర్ ఈదగా లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మన దేశంలో అన్ని కులాల మతాల వారు కలిసిమెలిసి ఉండాలని, దేశ సరిహద్దులో దేశం కోసం పోరాడుతున్న సైనికుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ అధ్యక్షులు ఖాజా ఖాన్, ఉపాధ్యక్షులు ముల్లా హైమద్, షేక్ ఫిరదోస్, లారీ అసోసియేషన్ లీడర్ షేక్ ఖలీల్, బీర్కూర్ మసీదు ఇమామ్ మొహమ్మద్ ఖాదర్,ఇతర సదస్సులు పాల్గొన్నారు.

## మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తితో తెలంగాణకు శాశ్వత ఆర్థిక నష్టం

### వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.
### నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్. జూన్ 7(ప్రజజ్యోతి):
నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో బీఆర్ఎస్ తీసుకున్న తప్పుడు నిర్ణయాలు కమిషన్ల కర్ణుడితో తెలుగాలకు శాశ్వదం జరిగిందని నీటిపారుదల ముంద్రి కెప్టెన్ బిమ్మమాన్రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజె పై బీఆర్ఎస్ నేత జీహరీష్ ను అవాస్తవిక ప్రజారంపై తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టపై ఆర్ఎస్ ప్రచారానికి అంశాల వారీగా కౌంబర్ ఐదేళ్లలో మేడిగడ్డలో ఎత్తిపోసిన నీళ్లు 112 టీఎంటీ కాళేశ్వరం ప్రాజెక్టులకు మేడిగడ్డ గుండెకాయ చెప్పి మీనే బ్యారేజీ నుంచి ఎత్తిపోసిన కాళేశ్వరు నీటిగా పరిగణనలోకి తీసుకోవాల్సిఉంటుంది. 2010లో బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. లో టీఎంసీలు, 2010-10 2011 2010 2000 2001 టీఎంసీల142 జీవంకీలలు మేడిగడ్డ నుంచి పత్తిపోశాను. ఇందులో మళ్లీ వరదలు గాద్ సముద్రం నీ 40 టీఎంసీ ఇటీఎంసీలతో ఎకరాలకు నీళ్లు ఎట్లా ఇచినవో చెప్పు.. లి 2 జూలైలో వరదలకు సిరిపురం అన్నారు) పంప్ హౌస్ నీట మునిగింది అదే సంవత్సరం కన్నెపల్లి(మేడిగడ్డ) స్ట్ వాల్ కూడా, సంక్షోన్లోని మోటార్లు దిబ్బతిన్నాయి ఆ సంవత్సరం ఎత్తిపోశారు. 2003 71వ తేదీన మేడిగడ్డ బ్యారీ కుంగింది. బ్యారేజీలు మళ్లింపు కోసమే కట్టిరి ఫరక్కా కట్టింది మళ్లింపు కోసమే రాద్) వనాధి పల్లే మనుగడ 1913.. ఇప్పటికి చెట్టు నిదరలేదు. మేడిగడ్డ, ఇన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రతిపాదించింది వీఆర్ఎస్ హయాంలోనే, నిర్మాణ వీఆర్ఎస్ హయాంలోనే జరిగింది. మేడిగడ్డ కుంగింది కూడా బీ హయాంలో పచర్కా బ్యారేజీని మళ్లింపు కోసం కరీ కాళేశ్వరం బ్యారేజీలు కట్టింది న మళ్లింపు కోసం కేసీఆర్ కుటుంబ అవి కాళేశ్వరం బ్యారే తుమ్మిదేళ్ళ వద్ద బ్యారేజీ కడతామని మహారాష్ట్రతో ఒప్పందం చేసుకొని ఏడుగులతో ర్యాలీలు తీయలేదా బ్యారేజీ కట్టకుండా ఎందిదిరక్కనపెట్టాడు. ఉమ్మిడిహెట్టి కనీత పేరు కా ఫైనలు నాదనేది ప్రధాన కారణం తన్వికిపెట్టి మంచి ఎల్లంపల్లిగా నీటిని గ్రాబిజీతో తరం 100 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మాణం జరిగింది. తమ్మిడిహెట్టి బ్యారేజ్ డి 180 కిలోమీటర్ల రాజా గ్రావిటీతో నీళ్లు వచ్చేది. మేడిగడ్డ వల్ల 100 కిలోమీటర్ల వెళ్లి.. నీటిని విల్లిపోవడం వరలు రాగానే మళ్లీ నీటిని సంద్రంలోకి వదిలేయను కాళేశ్వరం ఎత్తిపోతల పదకం కాదు తిప్పిపోతల పథకం, బదేళ్లలో 12 నీటిని టీఎంసీలను తిరిగి సముద్రంలోకి వదిలేయడానికి కట్టిన సథకం. క్రిరాలసాగర్, ప్రసాద విల్లంపల్లి, లోయర్ కులేడు ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ రావు మీ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కి రూ.3 కోట్లను వెచ్చించడం అడిగింది. రూ.11,673 కోట్లకు వెచ్చించారు.
లి కాళేశ్వరం బ్యారేజీ వైఫల్యానికి ప్రధాన కారకులు కేసీఆర్, హరీష్లే 118 రారా నీటిసాకుడల శాఖ ఇత్రిగా ఉండి వారు పనులు చేపట్టి ప్రజాధనం దున్నియోగం చేసినందుడు ప్రజలకు వేషరతులు క్షమాపణ చెప్పాల్సింది పోయీా... ఎదురుదాడికి తగు సిగ్గు వదకంటే ప్రజల మావణ చెప్పా వద్ద నీటి లభ్యత లేదని ఏ రోజు కూడా సీయూ చెప్పలేదు కది వచ్చి అబద్ధం. ఫైనల ృద్ధి కోసమ్ గత కాంగ్రెస్ ప్రభుత్వానికిపేరు రావొద్దనే కారణాలతోనే తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ ప్రాజెక్టు రూ వేల కోట్లతో పూర్తి ఇప్పటికి తుమ్మిడిహెట్టి 17. లక్షల ఎకరాలు కొత్త ఆయకట్టుడు కట్టాడు. తుమ్మికట్టి వద్ద ప్రాజెక్టు కొనసాగింది ఉంటే. ఆ అది మీరు రూలక కోరుతో దేశీశ్వరు కల్లతో ఇప్పటి పాలమూరు-రంగా నెట్టింపాడు, బీమా ఎస్ఎఎటిబీపీ ఉండి సీతారామ ప్రాజెక్టు ప్రాజెక్క ఇరస్మ ఫన్ షో కెనాల్ పూర్తయ్యేది. మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్ల తెలంగాణ రాష్ట్రానికి గానికి శాశ్వత జరిగింది. మీ క కక్కర్తి వల్ల తెలంగాణ ప్రజలు నీటిపాదంకు తీసుకున్న అప్పులకు ఏలా రూ 10 వేల కోట్ల వడ్డీ కట్టాల్సివస్తోంది వడ్డీల భారం తెలంగాణ ప్రజలపై మిరికి మీరే కారణం. మీరు కాళేశ్వరం అని సంపులు నడిసినప్పుడు విద్యుత్ బారమే నెలకో అన్నది.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టి ఉంటే. సమ్యుత్ వారు కేవలం రూ 200 కోన్ని అయ్యేది అన్ని విధాలుగా మీ తప్పుడు నిర్ణయాలకు తెలంగాణకు ఆర్థిక భారం కాకృతంగా సరిచిపోయిందని అన్నారు.

## కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో దద్ధరిల్లెలా మ్రోగిన తుడుందేబ్బ

కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 07 ప్రజా జ్యోతి:
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రములో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందేబ్బ అధ్వర్యంలో టైగర్ దీక్ష లో పాల్గొని సంపూర్ణ సంఘీభావం తెలిపి టైగర్ జోన్ రద్దు చెసే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదూ అని అన్నారు సంధర్భంగా తుడుందేబ్బ రాష్ట్ర జిల్లాల నాయకులు మండలాల నాయకులు



కారిడార్ పేరిట జీవో నం 49 నీ రద్దు చేయాలనీ కుమ్రం భీం చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ మార్కెట్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీగ ఆదివాసులతో మహ ర్యాలి చేశారు అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్ ఎదుట రాజ్ గోండ్ సేవ సమితి గొండ్వాన పంచాయితి రాయ్ సెంటర్ అధ్వర్యంలో గత 10 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార ప్రజ ప్రతినిధులు మాజి ప్రజ ప్రతినిధులు పలువురు మాట్లడుతూ టైగర్ జోన్ రద్దు చేయాల్సిందే అడవి నె నమ్ముకొని అడవి నే దేవునిగా భావిస్తూ అడవి నీ కాపాడుకుంటూ వస్తున్న ఆదివాసిలను ఇబ్బందులకు గురి చేస్తున్నా అటవి శాఖ అధికారులూ ఇప్పుడు టైగర్ కారిడార్ పేరిట జీవో నం 49 నూ తీసుకొని రావటం ఇది చాల అన్యాయమని అన్నారు, చాల సందర్భాలలో పోడు భూముల విషయంలో అటవి శాఖ అధికారులు దౌర్జన్యానికి చేసినా ఘటనలు ఇప్పుడూ కూడా ఆ గాయాలు మనలేదని అలాంటిది ఇప్పుడు టైగర్ జోన్ తీసుకొచ్చి ఆదివాసి హక్కులను కాలరాసే విధంగ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఎన్నో సందర్భాలలో ఆదివాసులకు అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టులు చేసినా దౌర్జన్యాలు అటవి శాఖ చేశారని ఇప్పుడూ టైగర్ జోన్ అమలూ చేస్తే ఆనాటి కుంరం భీం పోరాటం చేసినట్టు ఎదురు దాడులకు దిగుతామని తాడో పెడో తేల్చుకుంటామని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చొరవ తీసుకొని టైగర్ జోన్ రద్దు చేయాలని అన్నారు ఆదివాసి గ్రామాలలో ఇక అటవి శాఖ అధికారులూ వచ్చేదే లేదు అని అటవి శాఖ వారిని ఆదివాసి గ్రామాలకూ రాకూడదు అని ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కిన అటవి శాఖ వారికి టైగర్ జోన్ రద్దు చేయాలనీ అల్టిమేటం జారీ అని అన్నారు ఆదివాసి ప్రతి గ్రామంలో అటవి శాఖ కు వ్యతిరేకంగా టైగర్ జోన్ రద్దు చేయాలనీ నిరసిస్తూ సోమవారం రోజున గ్రమ గ్రామాన నల్ల జెండాలు ఎగరువేసి నిరసన తెలపాలని ఆదివాసి సంఘాలు తుడుందేబ్బ రాజ్ గొండ్ సేవ సమితి గొండ్వానా పంచాయితి రాయ్ సెంటర్ మరియు ఆదివాసి పలు సంఘులు



ప్రకటించారు కార్యక్రమంలో వీరితోపాటు రాజ్ గొండ్ సేవా సమితి జాతీయ నాయకులు, సిడం అర్జు మాస్టర్ ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్స పోచయ్య కుమ్రం భీం ఆసిఫాబాద్ తుడుందేబ్బజిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్, అదిలాబాద్ తుడుందేబ్బ జిల్లా అధ్యక్షులు పెందొర్ దాదిరావ, రాజ్ గొండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు మడవి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పచ్చకీ కేశవ్ రావు మడవి నర్సింగరావు పేందూర్ ధర్మ ,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మడవి భారత్ భూషణ్ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ మారుతి తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వెడ్మ భగవంత్ రావు డివిజన్ నాయకులు కనక ప్రభాకర్ కొర్కేట జ్ఞానేశ్వర్, తుంరం సందీప్ మరియు వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు యువకులు జాతి ప్రజలు పాల్గొన్నారు

# సెల్‌ఫోన్‌తో బాల్యం బంధీ!

మొదటిపేజీ తరువాయి..

మా అబ్బాయి ఫోన్ ఆఫ్ చేసి ఆన్ చేస్తాడు.. ఆటలు ఆడతాడు... మాకు కూడా చేతకాదు.. ఎన్ని తెలివితేటలు అంటూ తల్లిదండ్రులు తమ పిల్లల గురించి గొప్పగా చెబుతూ మోసపోతుంటారు. సోషల్ మీడియాతో ఎన్ని ప్రయోజనాలున్నాయో... దుష్ఫలితాలు అంతకుమించి ఉన్నాయనేది వాస్తవం. ఇప్పటికే అనేక సంస్థలు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ మాధ్యమాల ఉచ్చులో బాల్యం బంధీ అవుతుంది. ఇదే పెద్ద ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఐదేళ్ల లోపు చిన్నారులు సైతం సెల్ ఫోన్ అలవాటు పడడంతో మాటలు ఆలస్యానికి కారణాలుగా వీటిని నిర్ధారించారు. పుట్టినప్పుడు నుండి ఐదేళ్ల లోపు ప్రతి చినారులోనూ ఒక నిమిషానికి 7 న్యూరాన్లు ఒకదానికి ఒకటి సంబంధం ఏర్పరుచుకుంటున్నాయి. ఇది ఏర్పరచుకున్న సమయంలో అవి మెదడులో వీరికి శక్తికి, మాట్లాడడానికి అవసరమైన వాటిని అభివృద్ధి చేస్తాయి. ఈ ఐదేళ్ల లోపే అవి పెరిగే క్రమంలో అతడు చూస్తున్న దానిని గ్రహించాలని ప్రయత్నం చేస్తాడు. ఈ సమయంలో ఫోన్ ఇస్తే ఫోన్ లో వినబడే మాటలు వింటాడు. కానీ పెదాల కదలికలను గుర్తించలేడు. దీంతో వినికిడి శక్తి మామూలుగానే ఉంటుంది. దానిని మాటలుగా మార్చే ప్రక్రియ ఎదగదు.

### స్మార్ట్ సెల్ ఫోన్ లేనేది రోజు గడవదు

ఆధునిక సాంకేతిక యుగంలో స్మార్ట్ ఫోన్ అన్ని రంగాల్లో కీలకపాత్ర పోషిస్తుంది. స్మార్ట్ ఫోన్ లేనిదే రోజు గడవదంటే అతిశయోక్తి కాదు. నిదుర లేచినప్పటి, నిద్రకు ఉపక్రమించే వరకు ప్రక్కన స్మార్ట్ ఫోన్ ఉండాల్సిందే. సగం పనులు దీనితోనే అవుతున్నాయంటే మాటలు కాదు. ఒకవైపు స్మార్ట్ ఫోన్ తో ఎన్ని ఉపయోగాలున్నాయో.. అంతకుమించి సమస్యలు సైతం ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలపై సెల్ ఫోన్ పెను ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం 99 శాతం మంది చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉంటుంది. చిన్నపిల్లలు ఈ ఫోన్ ల వల్ల అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని కొన్ని అధ్యయనాల్లో తేలింది.

### వినికిడి శక్తిపై ప్రభావం

జంతువుల నుండి మనుషులను వేరు చేస్తుంది కేవలం మాటే..! అదే మాటనే భాషగా మార్చుకొని మానవుడు ఎంతో ఎత్తుకు ఎదిగాడు. ఈమాటకు ప్రధాన కారణం వినికిడి శక్తి. ఈ వినికిడి శక్తి అనేది చిన్నారుల్లో ఐదేళ్ల లోపే పూర్తిస్థాయిలో ఏర్పడుతుంది. ఈ ఐదేళ్ల లో దీని ద్వారానే మాట వస్తుంది. అనేక లోపాల కారణంగా చిన్నారుల్లో వినికిడి శక్తి కోల్పోతున్నారు. కానీ అన్నీ ఉండి వినికిడి శక్తి సక్రమంగా ఉండి మా అబ్బాయికి ఐదేళ్లు వచ్చినా మాటలు రావడం లేదంటూ వైద్యుల వద్దకు ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో తల్లిదండ్రులు వెళ్తున్నారు. వారిని అన్ని రకాలుగా పరీక్షించిన వైద్యులు ఏ లోపం లేదని వినికిడి శక్తి 100 శాతం సక్రమంగా ఉందని చెప్పి వారు కూడా మాటలు ఎందుకు రావడం లేదని దానికి కారణాలు వెతుకుతున్నట్లు తెలుస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమందికి ఈఎన్టి వైద్యుల వద్దకు వచ్చిన సమస్యలతో పరిశోధించిన శాస్త్రజ్ఞులు నిర్ధారించిన విషయం ఒకటే అదే స్మార్ట్ ఫోన్...

### బుద్ధి మాంధ్యానికి కారణం..

మాటలు ఆలస్యం అయినవారు భవిష్యత్తులో బుద్ధి మాంద్యానికి కూడా కారణం అవుతారని హెచ్చరిస్తున్నారు. అందువలన ఐదేళ్ల లోపు చిన్నారులకు ఎటువంటి స్మార్ట్ ఫోన్, వీడియో ప్లేయర్, కంప్యూటర్ చూసే అవకాశం ఇవ్వవద్దని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకప్పుడు రేడియో మాగ్నెటిక్ ఫ్రీక్వెన్సీ కారణంగా సెల్ ఫోన్ వింటే ఐదేళ్ల లోపు చిన్నారులలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు పెరుగుతాయని, భవిష్యత్తులో కణితలు ఏర్పడుతాయని హెచ్చరిస్తున్నారు. కానీ అవన్నీ భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలు. ప్రస్తుతం ఫోన్ తో ప్రమాదం ఇప్పటికప్పుడే పొంచి ఉంది.

### మెదడుపై ప్రభావం..

పిల్లవాడు సాధారణంగా ఏడు గంటలు మెలకువగా ఉంటాడు. అందులో భోజనానికి, స్నానానికి మూడు గంటలు పోయినా గ్రహణ శక్తి ఉండే సమయం 7 గంటలు. ఈ 7 గంటల్లో రెండు గంటలు టచ్ ఫోన్ ఇచ్చిన సాధారణంగా ఆడియో ప్రభావం కన్నా వీడియో ప్రభావం మెదడుపై ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ ఏడు గంటలకు కూడా దీని ప్రభావమే ఉండి చిన్నారి కొత్త విషయాన్ని మాట్లాడడానికి ప్రయత్నించడు. అదే మాటలు ఆలస్యం రావడానికి కారణమవుతుంది.

### గుర్తించడం ఎలా...!

చిన్నారి టచ్ ఫోన్ కు బానిస అయ్యాడని గుర్తించాలి. దీనికి ఒకటే మార్గం. పిల్లవాడి నుంచి ఫోన్ తీసుకోగానే అసాధారణ ప్రవర్తనకు దిగుతాడు. మామూలుగా పిల్లలు ఏడుస్తారు. కానీ ఈ లక్షణాలు ఉన్నవారు తల గోడకేసి కొట్టుకోవడం, చేతితో బలంగా గోడను కొట్టినటువంటి అసాధారణ ప్రవర్తనకు వెళ్తాడు. కారణం వీడియో చూపే ప్రభావం. వీటిని గుర్తిస్తే వెంటనే అప్రమత్తం కావాలి.

### స్పీచ్ థేరపిస్ట్ శిక్షణ...

ప్రస్తుతం మన సమాజంలో 40 శాతం మంది చిన్నారులు ఐదేళ్ల లోపే టచ్ ఫోన్ చూస్తున్నారు. వీరిలో కనీసం 10 నుండి 20 శాతం మంది వినికిడి లోపం సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు అంచనాకు వచ్చారు. అందువల్ల తల్లిదండ్రులు ఈ అలవాటు ఉంటే వెంటనే మానిపించడం, స్పీచ్ థేరపిస్ట్ ను కలిసి మాటలు మాట్లాడే ప్రక్రియను వేగవంతం చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు.

### ఐదేళ్ల లోపు చిన్నారులకు సెల్ ఫోన్లు ఇవ్వవద్దు..

పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు ఫోన్ లో వీడియోలు చూపిస్తుంటారు. దీంతో పిల్లలు ఏడుపు మానడానికి ఆనంద పడుకుంటారు. కానీ ప్రమాదాన్ని మాత్రం గుర్తించడం లేదు. సెల్ ఫోన్ చూపించడం వలన మాటలు ఆలస్యం అవుతాయని దాంట్లో సందేహం లేదు. తల్లిదండ్రులు మాట్లాడక, కేవలం ఆయాల సంరక్షణ, బేబీ కేర్ సెంటర్లలో ఉండడం, వారు వీడియోలు చూపించడం కారణంగా మెదడులో మాట్లాడే కణాలు అభివృద్ధి చెందక మాటలు ఆలస్యం అవుతాయి. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే స్పీచ్ థేరపి ద్వారా వారిని సాధారణ స్థితికి తెస్తున్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు ఫోన్ చూపిస్తే ఆ పిల్లవాడు భవిష్యత్తు నాశనం అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

### ఇలా అధిగమించవచ్చు...

మార్పు అనేది తల్లిదండ్రుల నుంచే మొదలు కావాలి. మొబైల్ పై నియంత్రణ అనేది వారి నుండే ప్రారంభం అవ్వాలి. సెల్ ఫోన్ వాడడం తగ్గించాలి. అవసరం ఉంటే తప్ప ఇతర వ్యక్తులతో మాట్లాడవద్దు. అప్పుడే తల్లిదండ్రులను చూసి పిల్లలు తమ వాడకం తగ్గించుకుంటారు. అలాగే ప్రతి ఇంట్లోనూ మొబైల్ ఫ్రీ జోన్ ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు బెడ్ రూమ్, డైనింగ్ లలో సెల్ ఫోన్ వాడకుండా ఉండాలి. అక్కడ తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడవద్దు. ప్రతిరోజు కొద్ది సమయం స్క్రీన్ లేని టైం గా డిక్లేర్ చేసుకోవాలి. ఇది ప్రతి ఇంట్లోనూ ఉండాలి. వీటి ద్వారా మెల్లమెల్లగా పిల్లలు యూజెస్ తగ్గుతుంది. చిన్నపిల్లలు సెల్ ఫోన్ ను వాడితే తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి.

### సాధ్యమైనంత వరకు సెల్ ఫోన్ ను దూరంగా ఉంచాలి....
### డా. మోతిలాల్ పిల్లల వైద్య నిపుణులు

చిన్నపిల్లలు మారం చేస్తున్నారని వారి తల్లిదండ్రులు ఎక్కువగా సెల్ ఫోన్ ఇచ్చి అలవాటు చేస్తున్నారు. తద్వారా చిన్నారులు అనారోగ్యానికి గురయ్యే



అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గజిబిజి జీవితంలో చిన్న పిల్లలు అన్నం తినడానికి మారం చేస్తే కాసేపు వారికి సెల్ ఫోన్ ను తల్లిదండ్రులు అలవాటు చేస్తున్నారు. సెల్ ఫోన్ అలవాటు చేయడం వల్ల వారి పెరుగుదలతో పాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లలు ఏడవకుండా తల్లిదండ్రులు ఫోన్లో వీడియోలు చూపిస్తుంటారు. దీంతో పిల్లలు ఏడుపు మానడానికి ఆనంద పడుతుంటారు. కానీ ప్రమాదాన్ని గుర్తించడం లేదు. ముఖ్యంగా మానసిక సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. పిల్లలకు మాటలు రావడం కూడా ఆలస్యం అవుతుందంటే సెల్ ఫోన్ లే ముఖ్య కారణం. మరి ముఖ్యంగా ఐదేళ్ల లోపు చిన్నారులకు పూర్తిగా సెల్ ఫోన్ ను దూరంగా ఉంచాలి. పిల్లల ముందు తల్లిదండ్రులు కూడా సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకుంటే మంచిది. పిల్లల తల్లిదండ్రులు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఫోన్ ను దూరంగా ఉంచి సరదాగా తోటి పిల్లలతో ఆటలు ఆడేలా చూడాలి. ఏది ఏమైనా సెల్ ఫోన్ వల్ల చిన్నారులకు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున వాటి నుండి దూరం చేసేందుకు తల్లిదండ్రులు సైతం శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

మొదటిపేజీ తరువాయి..

రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు- చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్ మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు-, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు-, ఫ్లాట్లు- కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

మొదటిపేజీ తరువాయి..



మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ-
ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్లాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని తుమ్మల స్పష్టం చేశారు.ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు.తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చామని.. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే కమిషన్ వేశారని పేర్కొన్నారు.కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ-.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరంకు శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ- అదని తుమ్మల క్లారిటీ- ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకుల గూడెం పనుల కోసం సబ్ కమిటీ- వేశారని మంత్రి తుమ్మల అప్పటి బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకున్నారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ- ఆమోదం తెలిపిందనడం అబద్ధమని మంత్రి చెప్పారు. కాళేశ్వరం కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు.












Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967